www.aksharamtelugudaily.com

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

**అనుబంధ సంచిక**

శనివారం, 25 నవంబర్ 2023 పేజీలు : 10



## సీఎం కేసీఆర్ రామగుండం ఆశీర్వాద సభ

# సక్సెస్

- రామగుండం నియోజకవర్గంలో జోష్ పెంచిన సీఎం
- సభ సక్సెస్‌తో రామగుండం ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్ విజయం ఖాయమే..
- ఏ నోట విన్న చందర్ గెలిచినట్టే అనే మాటే చర్చ
- రామగుండం నియోజకవర్గంలో కోరుకంటి చందర్‌కు సరిలేరు ఎవరు

2లో..




- ప్రజాస్వామ్యంలో మీ దగ్గర ఉండే ఒకే ఒక బలమైన ఆయుధం మీ ఓటు
- రామగుండంలో ఎమ్మెల్యే చందర్ గెలిస్తే బిఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుంది
- ఎవరో మా చిన్నయ్య చెప్పిండు మా బామ్మర్ది చెప్పిండు అని విచక్షణారహితంగా ఓటేస్తే గోల్మాల్ అవుతుంది
- దుకాణం షురూ అయితది అదే బిఆర్ఎస్
- రాష్ట్ర ముఖ్యమంత్రి బి ఆర్ ఎస్ అధినేత కేసీఆర్

2లో..

ఎన్నికలు ఎప్పుడు వచ్చినా..

# ఆగమాగం కావద్దు..

ప్రజాస్వామ్యంలో మీ దగ్గర ఉండే ఒకే ఒక బలమైన ఆయుధం మీ సొంత ఓటు అని అది సద్వినియోగ పరిస్తేనే మంచి ప్రభుత్వం వస్తుంది మంచి జరుగుతుంది. రామగుండంలో ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ను గెలిస్తే రాష్టంలో అదే పార్టీ అధికారంలోకి వస్తుందని 30 తారీఖున ఓట్లు పడతాయి డిసెంబర్ 3న లెక్కబెడుతారు. ఆ తర్వాత దుకాణం క్లోజ్ అయితది అని మీరు అనుకుంటారు కానీ అప్పుడే దుకాణం షురూ అవుతుందని అదే బిఆర్ఎస్ ప్రభుత్వం అని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ స్పష్టం చేశారు. శుక్రవారం గోదావరిఖని సింగరేణి జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో ఏర్పాటు చేసిన రామగుండం నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యఅతిథిగా ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్గొని మాట్లాడుతూ రామగుండం ప్రాంతంలో ఏ ఏ పార్టీల అభ్యర్థులు ఉన్నారు ఆయా పార్టీల గురించి ఆలోచించి తెలంగాణ కోసం ఉద్యమించి తెలంగాణ సాధించిన ఉద్యమపార్టీ 9 ఏళ్లలో ఏమి చేసిందని ఆచితూచి విలువైన ఓటు హక్కు ను వినియోగించుకుని సరైన నాయకుడు ఎవరని ప్రజలతో ఉండేది ఎవరని ఆలోచించి ఎవరు పనిచేస్తారు ప్రజా సేవ చేస్తారనేది ఆలోచించి ఓటు వేయాలని అన్నారు.

గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/అక్షరం న్యూస్
(సిరిమల్లె మధు పెద్దపల్లి బ్యూరో)







## దుమ్మురేపిన

# సీపీఐ సభ..

**కిక్కిరిసిపోయిన ఎం.జి రోడ్**

- సాంకేతిక కారణాలవల్ల రాలేకపోయిన ఏ.ఐ.సిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక వాద్రా
- కాంగ్రెస్ మిత్రపక్షాలు బలపర్చిన సీపీఐ అభ్యర్థి కూనంనేని ని చట్టసభల్లో పంపాలి : పొంగులేటి
- కాంగ్రెస్, కమ్యూనిస్టుల ఐఖ్యత చారిత్రక అవసరం
- బిజేపి మళ్లీ గెలిస్తే ప్రమాదంలో ప్రజా స్వామ్యం ,కేసిఆర్, మోడిలు ఒక్కటే..
- సాంబశివరావు గెలుపు మార్పుకు నాంధి కావాలి సిపిఐ జాతీయ కార్యదర్శి :డి.రాజా

3లో





## ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి..

**జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి.ఉదయ్ కుమార్**

నాగర్ కర్నూల్ (అక్షరం న్యూస్): ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా ఎన్నికల వ్యయ, సాధారణ పరిశీలకులసమక్షంలో సూక్ష్మ పరిశీలకుల ర్యాండమైజేషన్‌ప్రక్రియ పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి ఉదయ్ కుమార్ తెలిపారు. ఎన్నికల సంఘం మిగతా3 లో..



# ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఆగమాగం కావద్దు..




(మొదటి పేజీ తరువాయి)

మన దేశంలో ప్రజాస్వామ్య ప్రక్రియ ఉన్నది గాని అది ఎంత అయితే పరిణితి చెందినదనో ఇంకా అంత పరిణితి చెందలేదు అభివృద్ధి చెందిన దేశాలలో బ్రహ్మాండమైన రాజకీయ పరిణతి ఉంటది దాంతోనే ఆ దేశాలు ముందుకు దూసుకుపోతున్నాయి.అట్లనే మన దగ్గర జరగాలని నేను కోరుకుంటున్నా.ఎలక్షన్ ఎప్పుడైనా వస్తాయి ఎలక్షన్ వచ్చినప్పుడు ఏమవుతుంది ఎందుకంటే ఇక్కడ ఎమ్మెల్యే గెలుస్తాడో అక్కడ అదే గవర్నమెంట్ వస్తది ప్రజాస్వామ్యంలో మీ దగ్గర ఉండే ఒకే ఒక బలమైనటువంటి ఆయుధం మీ సొంత ఓటు అది సద్వినియోగపరిస్తే మంచి ప్రభుత్వం వస్తది మంచి జరుగుతుంది ప్రజా స్వామ్యం లో మీ దగ్గర ఉండే ఒకే ఒక బలమైనటువంటి ఆయుధం మీ సొంత ఓటు అది సద్వినియోగ పడితేనే కదా ఎందుకంటే వచ్చే ఐదు సంవత్సరాల రాష్ట్ర భవిష్యత్తు రామగుండం గోదావరిఖని భవిష్యత్తు మీ అందరి భవిష్యత్తు మీ తలరాతలు కూడా రాస్తది నీ ఓటు మంచి పద్ధతిలో ఆలోచించి ఓటు వేస్తే ఎవరు వస్తే మంచిది అనేది నిర్ణయించుకుని ఓటు వేయాలి ఆ పార్టీల చరిత్ర ఏంటి ఆ పార్టీ నడవడిక ఏంటిది సమాజం గురించి ప్రజల గురించి రైతుల గురించి పేదల గురించి కార్మిక వర్గాల గురించి ఏ పార్టీ ఆలోచిస్తున్నాయి ఏ పార్టీ ప్రజల పక్షాన ఒక దృక్పథం ఉందన్నది దానిమీద మీరు నిర్ణయించి ఓటేస్తే చాలా మంచి పనులు జరిగే అవకాశం ఉంది.గోదావరిఖని కథ వేరు.నేను ఇంతకు ముందే పార్టీలో చరిత్ర అని చెప్పిన నేను టిఆర్ఎస్ పార్టీ పుట్టిందే తెలంగాణ కోసం మీ కండ్ల ముందరనే పుట్టింది తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి ఇక్కడ ప్రజల హక్కులు కాపాడింది టిఆర్ఎస్ పార్టీ పుట్టిందే తెలంగాణ కోసం మీ కండ్ల ముందరిని పుట్టింది తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి మన సొంత రాష్ట్రాన్ని సాధించుకొని సంక్షేమ పథకాలతో ముందుకెళ్తుంది అన్నారు.ఈ కాంగ్రెస్ దద్దమ్మ నాయకుడు చేతగాక సమైక్య నాయకులు పెడితే వాళ్లు కేంద్రం దగ్గర అప్పులు తెచ్చింది అప్పుల పాలు చేసింది.ఈ రాష్ట్రం ఎవరి చేతిలో ఉంటే సురక్షితంగా ఉంటది రామగుండం కూడా సురక్షితంగా ఉంటుంది అని మీరు ఆలోచించి ఓటేస్తే డెఫినెట్గా అభివృద్ధి చెందుతుందన్నారు.మంచి ప్రభుత్వం వస్తది మంచి జరుగుతుంది ఎవరు వస్తే మంచిది అని మీరు ఆలోచించి ఓటేస్తే డెఫినెట్గా అంతే మంచి జరుగుతుందన్నారు నాకు తెలవద నేను ఇంత తెలంగాణ కోసం మీ కండ్ల ముందరనే పుట్టింది తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి ఇక్కడ ప్రజల హక్కులు కాపాడాలని పుట్టింది బిఆర్ఎస్ అని అన్నారు. కాంగ్రెస్ ఈ రాష్ట్రాన్ని దేశాన్ని పరిపాలించింది వేరే పెద్ద స్టోరీలు అవసరం లేదు సింగరేణి ముంచింది ఎవడు నాకు అర్థం కాదు అసలు ఉన్న తెలంగాణ ఉన్న తెలంగాణ మునుగొట్టి సింగరేణి 600 కోట్ల మారిటోరియం అప్పు ఈ కాంగ్రెస్ దద్దమ్మ నాయకులు సమైక్య నాయకులు పెడితే వాళ్లు కేంద్రం దగ్గర అప్పు ఉంది అని కేంద్రానికి సింగరేణి తాకట్టు పెట్టి 49% వాటా ఇచ్చింది దద్దమ్మ కాంగ్రెస్ అన్నారు ప్రభుత్వానికి 49 తెలంగాణ వచ్చిన తర్వాత దాని పునరుద్ధరించు కొని అనేక విషయాలు చర్చించినట్లు తెలిపారు. గోదావరిఖని మండలాలు రూరల్ కూడా ఉంటాయి తెలంగాణ రాంగానే నిర్ణయాలు తీసుకోలేదు సంక్షేమం చేయాలని తర్వాత రైతు సంక్షేమం కార్మిక సంక్షేమలతో మొట్టమొదటి కరెంటు బాగా చేశారు 2014 సంవత్సరంలో తెలంగాణ భవన్లో దగుల్బాజీ కాంగ్రెస్ 200 పెన్షన్ ఇచ్చి దగా చేస్తే కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో నిరాధారణకు గురైన వృద్ధులు వికలాంగులు ప్రమాదంలో అంగవైకల్యం చెందినవారు భర్తను వదిలేసిన ఒంటరి మహిళలు భర్త చనిపోయి విధవరాలు మహిళలు ఇలా ఎంతోమంది నిరాధారణకు గురైన వారికోసం ఏదో ఒకటి చేయాలని ఆలోచించి 200 కాదు 2016 ఇవ్వాలని టిఆర్ఎస్ నిర్ణయం మేరకే అమలు చేశామని సాధించుకున్న తెలంగాణ లో ఆదరణకు నోచుకోని అభాగ్యులకు అన్ని కోల్పోయిన కొందరికి అండగా ఉండేందుకు ఆసరా పెన్షన్ ఇస్తున్నామని అందరి నిర్ణయం మేరకే అమలు చేశామని అన్నారు 55 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఒక్క పని చేయలేదని నిజాం రజాకార్లకు తొలగి అప్పులు చేసి తెలంగాణను తాకట్టు పెట్టారని సింగరేణి వాటాను అమ్ముకొని 49% కాంగ్రెస్ తీసుకుందన్నారు దాని ఫలితంగా సింగరేణి నష్టాల ఊబిలో కురుకొని దుర్భర పరిస్థితిలో ఉన్న సమయంలో తెలంగాణ ఏర్పడి 600 కోట్ల మారిటోరియం అందజేసి ఇవాళ సింగరేణి కార్మికులకు 35% లాభాల వాటా అందజేస్తూ ఏరియర్స్ లాభాల బోనస్ మొత్తం కలిపి 1000 కోట్ల రూపాయలను కార్మిక వర్గానికి అందజేశామని ఆయన గుర్తు చేశారు రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఈ ప్రాంతంలో మెడికల్ కళాశాల సబ్ రిజిస్టర్ కార్యాలయం జిల్లా కోర్టుల అదనపు భవనాలు కావాలని అడిగిన వెంటనే మంజూరు చేశామని నిర్మించామని రామగుండంలో సింగరేణి మెడికల్ కళాశాలలో ఏర్పాటు చేశామని సింగరేణి కార్మికుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు వడ్డీలేని రుణాలతో భవన నిర్మాణాలకు కృషి చేసినట్లు తెలిపారు కార్మికులు అంటే ఎన్నలేని అభిమానం ప్రేమ ఉందన్నారు ఎమ్మెల్యే చందర్ కోరిక మేరకు సింగరేణి కార్మికుల ఆదాయపు పన్ను రద్దు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికులకు హైపర్ వేతనాలు రెగ్యులరైజేషన్ చేయడం కోసం కృషి చేస్తామన్నారు తెలంగాణ రాష్ట్రంలో కండ్ల వ్యాధితో బాధపడుతున్న అందరికీ ఉచిత కంటి చికిత్స శిబిరం నిర్వహించి కంటి అద్దాలు అందజేసినట్లు తెలిపారు ఇంత మంచి ఆలోచన ఈ తొమ్మిదేళ్ల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సంక్షేమ అభివృద్ధి పథకాలను 55 ఏళ్ల కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు చేయలేదని జూట పార్టీ అని అన్నారు.తెలంగాణ వచ్చిన తర్వాత కాంగ్రెస్ జాతీయ కార్మిక సంఘాలు సింగరేణిలో పోగొట్టిన డిపెండెంట్ ఉద్యోగాలను పునరుద్ధరించుకునే 15000 మంది డిపెండెంట్ లకు వారసత్వ కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలు కూడా ఇచ్చుకున్నాం అది మీ అందరికీ తెలుసు పని కేసీఆర్ అన్నారు. రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ సింగరేణి కార్మికులకు ఆదాయ పన్ను మినహాయింపు చేయాలని రిక్వెస్ట్ చేశారని ప్రభుత్వ ఏర్పడగానే ఆదాయపన్ను రద్దు కోసం కృషి చేస్తామన్నారు.ఇంకా చాలా మంది ఆర్థిక నిపుణులతో మాట్లాడి కొత్తగా వచ్చింది తెలంగాణలో తెలంగాణ ప్రాంత ప్రజలు బాగుపడాలని ఏం సంక్షేమ పథకాలు చేయాలని సుదీర్ఘ చర్చ జరిపి తెలంగాణ ప్రజల కోసం సంక్షేమ పథకాలను పుట్టిన బిడ్డ నుంచి మొదలుకొని పెద్దల వరకు సంక్షేమ పథకాలు అమలు చేశామన్నారు తెలంగాణ రాష్ట్రంలో వైద్య కళాశాలలో ఆస్పత్రులు 300 బస్తి దావకణాలు నడుస్తున్నాయన్నారు. ఎమ్మెల్యే చందర్ కోరిక మేరకు రామగుండం మండలం పెద్దంపేట రాయదండి గ్రామాల్లో ఒక వెయ్యి పద్దెనిమిది ఎకరాల పంట పొలాలకు పట్టాలకు నోచుకొని నిజాం కారుల కాలం నుండి పొలం చేసుకుంటున్న పట్టాలు లేకపోవడం వల్ల చందర్ కృషితో ఆ రెండు గ్రామపంచాయతీలోని రైతులకు గ్రామస్థులకు కృషి కమ్మి భూములకు పట్టాలు ఇప్పించామని ఇవాళ వారు సంతోషంగా పంటలు పండిస్తున్నారని ప్రతి పంటకు సాగునీరు తాగునీరు అందిస్తూ తెలంగాణను సస్యశ్యామలం చేస్తున్నామన్నారు కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మూడు గంటల కరెంటు అంధకారం అవుతుందని 24 గంటలు విద్యుత్తు అందించే బిఆర్ఎస్ కావాలా మూడు గంటల కరెంట్ కావాలా ప్రజలు నిర్ధారించుకోవాలన్నారు రామగుండం నియోజకవర్గంలో కోరుకంటి చందర్ ను అత్యధిక మెజార్టీ గెలిపిస్తే రైతుబంధు రైతు బీమా 24 గంటల కరెంటు అభివృద్ధి పనులు అన్ని జరుగుతాయని ఇక్కడ ఎమ్మెల్యే చందర్ గెలిస్తే రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడుతుందన్నారు ప్రజలు ఆచితూచి ఏ ఏ పార్టీలు ప్రజలకు పనిచేస్తున్నాయో ఏఏ పార్టీలకు అధికారం ఇస్తే ఎంత అందగారం అవుతుందో ఆలోచించి తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలకు అమలవుతున్న సంక్షేమ పథకాలు కావాలా మళ్ళీ అదో పాతాళం తోకే కాంగ్రెస్ కావాలో నిర్ణయించుకుని ఓటు వేయాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఈ ప్రజా ఆశీర్వాద సభలో రామగుండం ఎమ్మెల్యే కోరు కంటి చందర్ మాట్లాడారు.ఆశీర్వాద సభలో బిఆర్ఎస్ టిబిజికేఎస్ నాయకులు కార్పొరేటర్లు మేయర్ డిప్యూటీ మేయర్ కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో అశేష ప్రజానీకం పాల్గొన్నారు.





## సీఎం కేసీఆర్ రామగుండం ఆశీర్వాద సభ సక్సెస్

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/అక్షరం న్యూస్:** గోదావరిఖని సింగరేణి జోహార్ లాల్ నెహ్రూ స్టేడియంలో రామగుండం ఆశీర్వాద సభ లో ముఖ్యఅతిథిగా పాల్గొని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రామగుండం నియోజకవర్గం లోని బిఆర్ఎస్ ప్రతినిధుల్లో కార్యకర్తల్లో ప్రజల్లో జోష్ ని పెంచారు. సీఎం సభ గ్రాండ్ సక్సెస్ తో రామగుండం నియోజకవర్గం లో నూతన ఉత్తేజం వెల్లి విరుస్తుంది ముఖ్యమంత్రి సభకు జనాలు అధిక సంఖ్యలో వేలాదిమంది తండోపతండాలుగా తరలివచ్చి ఎటు చూసినా జనం జనం ప్రభంజనం రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ విజయం ఖాయమనే సంకేతాలను తెలియజేసింది రామగుండం ప్రాంతంపై సీఎం కేసీఆర్ వరాల జల్లు కురిపించడంతో సింగరేణి కార్మికులను తన మదిలో ఉంచుకొని కాపాడుకుంటా హక్కులన్నీ సాధిస్తా ఎల్లవేళలా కార్మిక వర్గానికి అండగా ఉంటానని భరోసా ఇవ్వడంతో సింగరేణి కార్మికుల్లో ఉత్సాహం నెలకొంది ఆదాయ పన్ను రద్దు కోసం సీఎం కేసీఆర్ హామీ ఇవ్వడంతో కార్మిక వర్గం సంతోషిస్తుంది వాతావరణం చల్లగా కాస్త వర్షం కురుస్తుండడంతో సభ ఎలా జరుగుతుందోనే సందేహాలు ప్రత్యర్థులు వ్యక్తం చేసిన ఆ వాతావరణమే సభకు అనుకూలించి అనుకున్న దానికంటే ఎక్కువ జనం రావడంతో సీఎం బహిరంగ సభ విజయవంతంగా ముగిసింది సభకు వచ్చిన ప్రజలు రామగుండంలో నియోజకవర్గంలో ఎవరిని కదిలించిన ఏ నోట విన్న రామగుండం నియోజకవర్గం బి ఆర్ ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే కోరుకొండ చందర్ విజయం సాధించినట్టేనని గెలుపు ఖాయమైందనే చర్చ ఆ నోట ఈ నోట మొదలయ్యింది సరైన కార్మికుని బిడ్డ స్థానికుడు ఎవరికి ఏ ఆపద వచ్చినా ఆదుకునే మంచి మనసున్న చందర్ ఆపద్బాంధవుడిగా ఆదుకుంటూ అందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటాడు కాబట్టి ఈసారి ఎలాగైనా అందరికంటే మళ్ళీ చందర్ బెటర్ అనే చర్చ ప్రజల్లో మొదలైంది ఎన్నికల్లో నామినేషన్ వేసే ర్యాలీలో కూడా కోరుకంటి చందర్ వెంట జనం జనం ప్రభంజనముగా కదిలి వచ్చి ఆ రోజే విజయం ఖాయమనే సంకేతాన్ని రామగుండం నియోజకవర్గ ప్రజలకు తెలిసిపోయింది సీఎం సభ గ్రాండ్ సక్సెస్ కావడంతో నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో రామగుండం నియోజకవర్గంలో గెలిచేది. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రామగుండం ఎమ్మెల్యే కోరు కంటి చందర్ అనేది నియోజకవర్గం అంతా చర్చ మొదలయ్యింది.ప్రజలందరిలో ఏ నోట విన్న అభ్యర్థుల్లో అందరికంటే చందర్ నయమనే చర్చనీయాంశం మొదలయింది ఎన్నేళ్ల రామగుండంలో ఎవరు ఏ నాయకుడు ప్రజల పక్షాన నిలబడలేదని మెడికల్ కాలేజీ తీసుకురాలేదని రిజిస్టర్ కార్యాలయం కోర్టు భవనాలు రోడ్లు పట్టణాల సుందరీ కరణ పట్టణంలోని ప్రధాన చౌరస్తా కూడలల్లో ఆధునికరణ చౌరస్తాలలో అమరవీరుల స్తూపాలను మహనీయుల విగ్రహాలను నెలకొంది వాటర్ ఫౌంటేషన్ ఏర్పాటు చేసి కార్పొరేషన్ లో 100 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టి అందరి మన్ననలు పొందాడు ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వాద సభ సక్సెస్ తో రామగుండం నియోజకవర్గంలో కోరు కంటి చందర్ విజయం ఖాయం అనేది ప్రధాన చర్చనీ అంశంగా మారింది.

## ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి..

(మొదటి పేజీ తరువాయి)

నిబంధనలను అనుసరిస్తూ శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లోని యన్.ఐ.సి.సమావేశ మందిరంలో అచ్చంపేట కొల్లాపూర్ సాధారణ పరిశీలకులు సతీష్ కుమార్,జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు భేరా రామ చౌదరిల పర్యవేక్షణలో జిల్లా ఎన్నికల అధికారి ఉదయ్ కుమార్ పారదర్శకంగా ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశారు. జిల్లాలోని మూడు నియోజక వర్గాలలో కొన్ని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పర్యవేక్షణకు మైక్రో అబ్జర్వర్లను కేటాయిస్తూ ర్యాండమైజేషన్ ద్వారా ఆయా నియోజక వర్గాలకు సూక్ష్మ పరిశీలకులను కేటాయించారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గానికి 43 మంది మైక్రో అబ్జర్లను, అచ్చంపేట నియోజకవర్గానికి 47 మంది మైక్రో అబ్సర్వులను, కొల్లాపూర్ నియోజక వర్గానికి 45 మంది మైక్రోఅబ్సర్వర్లను కేటాయించినట్లు ఆయన తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో మైక్రో అబ్జర్వర్ల్ పర్యవేక్షణలో పోలింగ్ ప్రక్రియ కొనసాగ నున్నట్లు కలెక్టర్ తెలిపారుఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె సీతారామారావు ఈడియం నరేష్ ఎన్ఐసి కోఆర్డినేటర్ హర్షద్ తదితరులు పాల్గొన్నారు.?

## అక్రమ మద్యం పట్టివేత

- రెండు ద్విచక్ర వాహనాలు సీజ్
- తిమ్మాపూర్ ఎక్సైజ్ సీఐ ఇంద్రప్రసాద్



**కరీంనగర్, తిమ్మాపూర్ నవంబర్ 24 (అక్షరం న్యూస్):** ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున అక్రమంగా మద్యం తరలిస్తే చట్ట రీత్యా చర్యలుంటాయని తిమ్మాపూర్ సర్కిల్ ఎక్సైజ్ సీఐ ఇంద్ర ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామ శివారులో వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా రాయినేని రవి అనే వ్యక్తి అక్రమ మద్యం తరలిస్తుండగా 54 మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని, ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. అక్రమ మద్యం రవాణా చేసినా, నిల్వ చేసినా, అమ్మినా కఠిన చర్యలుంటాయని సీఐ హెచ్చరించారు. ఈ తనిఖాలలో ఎస్సైలు శ్రీకాంత్, సరిత సిబ్బంది. నరేష్, కొండల్ రెడ్డి, సురేష్, రజిత తదితరులు పాల్గొన్నారు.అదే విధంగా డిటిఎఫ్, కరీంనగర్ టీం. అన్నారం గ్రామ శివారులో అక్రమ మద్యం తరలిస్తున్న ద్విచక్ర వాహనం సీజ్ చేయగా ఆ వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

## అవకాశం ఇవ్వండి రాజేంద్రనగర్‌ను అభివృద్ధి చేసి చూపిస్తాం



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 24/ అక్షరం న్యూస్ :** నార్సింగి మున్సిపాలిటీ పరిధి లోని కొకపేట్ గోశాల లో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి కి మద్దతుగా కౌన్సిలర్ ఆదిత్య రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు బీజేపీని కోరుకుంటున్నారని వివరించారు. ఒక అవకాశం ఇవ్వాలి అని స్థానిక ప్రజలను కోరారు.కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అమలు సంక్షేమ పథకాలను వివరిస్తూ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ పార్టీకి పట్టం కట్టాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు. డబుల్ ఇంజన్ సర్కార్ తోనే అభివృద్ధి సాధ్యమని, కమలం పువ్వు గుర్తు బీజేపీ కే తమ ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ ఎన్నికల్లో ప్రకాష్‌గౌడ్‌ను ప్రజలు ఓడించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

# దుమ్మురేపిన సీపీఐ సభ....

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ అక్షరం న్యూస్ :** కొత్తగూడెంలో నియోజకవర్గంలో కాంగ్రెస్ మిత్ర పక్షాలు బలపరుస్తున్న సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు విజయాన్ని కాంక్షిస్తూ రైల్వే స్టేషన్ సెంటర్‌లో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్. కె.సాబీర్ పాషా అధ్యక్షత న జరిగిన ఈ సభతో కొత్తగూడెం పట్టణ రైల్వే స్టేషన్ మరియు ఎంజి రోడ్ ప్రధాన రహదారులన్నీ కిక్కిరిసిపోయాయి. సీపీఐ నిర్వహించిన ఈ సభకు భారీ గా జనం హాజరయ్యారు . ఈ సభలో ఏ.ఐ. సిసి ప్రధానకార్యదర్శి ప్రియాంక వద్రా రావాల్సి ఉండగా హెలికాప్టర్ లో సాంకేతిక కారణాల వల్ల రాలేక పోయారని పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు.



### సీపీఐ సభకు భారీగా హేమా హేమీలు

కాంగ్రెస్ మిత్ర పక్షాలు బలపరుస్తున్న సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు విజయాన్ని కాంక్షిస్తూ జరిగిన సభలో ప్రియాంక గాంధీ రావాల్సి ఉండగా రాలేక పోయారు కానీ సభకు వచ్చిన ప్రజలు మాత్రం ఓపికగా సభ మొత్తం నినాదాలతో సభా ప్రాంగణం హెూరెత్తించారు. ఈ సభలో మాజీ ఎంపీ లు అజీజ్ పాషా, డి రాజా, ఛత్తీస్ గడ్ మంత్రి లక్ష్మణ్, జాతీయ కార్యదర్శి కె. నారాయణ, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం అభ్యర్థి కూనంనేని సాంబశివరావు, ఏపీ కార్యదర్శి రామకృష్ణ, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, మాజీ ఎంపీ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా సిపిఐ కార్యదర్శి సాబీర్ పాషా, కాంగ్రెస్ నాయకులు నాగ సీతారాములు, కొత్వాల శీను పాల్గొని ప్రసంగించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్, కమ్యూనిస్టుల ఐఖ్యత చారిత్రక అవసరమని, దేశాన్ని బిజేపి నుండి విముక్తి చేసేందుకే ఐఖ్యంగా పోటీ చేస్తున్నట్లు సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా తెలిపారు. బిజేపి పాలనలో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని, బిజేపి ఓటమి ద్వారా దేశ ప్రజలకు స్వేచ్ఛ కల్పించాలని ఆయన కోరారు. కేసిఆర్, మోడీలు ఒకే చోటికి చేరుతున్నారని, వారిద్దరూ పాలించే హక్కును కోల్పోయారన్నారు. ఇప్పుడు కేసిఆర్‌ను 2024 పార్లమెంట్ ఎన్నికల్లో బిజేపిని ఇంటికిపంపాలన్నారు. పదేళ్ల మోడి పాలనలో దేశం అభివృద్ధి చెందక పోగా ఇప్పుడు ఇండియా పదమే ప్రమాదంలో పడిందన్నారు. అంతేకాకుండా ప్రజా స్వామ్యం, కార్మిక వర్గం, రైతులు, నిరుద్యోగులు పరిస్థితి అధ్వాన్నంగా ఉందని రాజా తెలిపారు. మోడి చెబుతున్నట్లు సబ్‌కాసాత్, సబ్‌కా వికాస్ అమలు కావడం లేదని, ఆయన అంబానీ, అధానితో ఉన్నారని, ప్రజలతో లేనేలేరని రాజా ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను విక్రయిస్తున్నారని, సింగరేణిని సైతం అదానీకి అప్పగించనున్నారన్నారు. అంబేద్కర్ రాజ్యాంగంలో పేర్కొన్నట్లు ఆర్ధిక, రాజకీయ, సామాజిక పరిస్థితులు ఇప్పుడు దేశంలో లేవని, ముస్లిం మైనార్టీలు ప్రమాదంలో ఉన్నారన్నారు. వివిధ మతాలకు, కులాలకు వేదికగా ఉన్న భారతదేశంలో మతోన్మాద రాజకీయాలు ఇబ్బందులు తెచ్చి పెడుతున్నాయన్నారు. దేశాన్ని, ప్రజాస్వామ్యాన్ని రక్షించాలంటే బిజేపి, దాని మిత్రపక్షమైన బిఆర్ఎస్‌ను ఓడించాలన్నారు. ఈనెల 30న జరగనున్న ఎన్నికల్లో కొత్తగూడెం నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, పోరాట యోధుడు కూనంనేనిని గెలిపించాలన్నారు. విప్లవ వారసత్వం కలిగిన వ్యక్తి చట్ట సభల్లోకి వెళితే ప్రజలకు మేలు చేకూరుతుందని రాజా తెలిపారు. సాంబశివరావు గెలుపుతో దేశంలో, రాష్ట్రంలో మార్పు రానుందని, ఆ మార్పు కోరుకునే వారంతా కంకి కొడవలికి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సభలో బాగం హేమంతరావు, కాంగ్రెస్ నాయకులు నాగసీతారాములు, తూము చౌదరి, సిపిఐ, సిపిఎం, టిడిపి, టిజెఎస్, వివిధ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# బీజేపీ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలి





- కేంద్ర హెూంమంత్రి అమిత్‌షా
- విమోచన దినోత్సవాన్ని జరపడానికి కేసీఆర్ భయపడుతున్నారు. : అమిత్ షా
- అధికారంలోకి వస్తే అక్రమార్కులను జైలుకు పంపిస్తాం
- చార్మినార్ భాగ్యలక్ష్మి ఆలయం సురక్షితంగా ఉండాలి అంటే మోదీ మళ్లీ గెలిపించాలన్నారు.
- బీఆర్ఎస్ పార్టీ కారు స్టీరింగ్ ఓవైసీ చేతిలో ఉందని కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా అన్నారు.

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 24/ అక్షరం న్యూస్ :** గండిపేట్ మండల్ బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పర్మాషి హెూటల్ నుండి హైదర్షకోట్ వరకు బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి రోడ్ షో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రి అమిత్ షా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ కారు స్టీరింగ్ ఓవైసీ చేతిలో ఉందని కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ పాలన, ముథోల్‌లో విఠల్ రెడ్డి పాలన నిజాం సర్కార్ పాలనను తలపిస్తున్నాయన్నారు. రెండోసారి అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కళ్లు నెత్తికెక్కాయని విమర్శించారు. కేసీఆర్ ప్రతి గ్రామంలో బెల్టు షాపులు పెంచి ఇందులో మాత్రం నెంబర్ వన్ స్థానంలో నిలిపారని ఎద్దేవా చేశారు. ప్రతి వందమందికి ఒక బెల్ట్ షాప్ ఏర్పాటు చేసిన ఘనత మన ముఖ్యమంత్రిదే అని మండిపడ్డారు. ఓ వైపు సంక్షేమానికి రూ.25వేల కోట్లు ఖర్చు చేస్తూ మరోవైపు మనందరికీ మద్యం అలవాటు చేసి ఆ మద్యం ద్వారా రూ.45వేల కోట్లు లాక్కుంటున్నారని ఆరోపించారు. బీజేపీ అధికారంలోకి రాగానే వరి మద్దతు ధర రూ.3100కు పెంచుతామన్నారు. ఒక ఇంట్లో ఇద్దరు అర్హులు ఉంటే పెన్షన్ వారిద్దరికీ అందిస్తామన్నారు. వ్యవసాయ పని ముట్లపై సబ్సిడీలు అందిస్తామని తెలిపారు. భాగ్యలక్ష్మి ఆలయాన్ని కాపాడుకోవాలంటే తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం రావాలన్నారు. ఎన్నికల్లో బీజేపీ కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి రాజేంద్రనగర్ నియోజకవర్గం అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డిని గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

# అప్రమత్తంగా ఈవిఎం కమీషనింగ్ ప్రక్రియ పూర్తి చేయాలి

**-కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్**

**పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ -24 అక్షరం న్యూస్:** అసెంబ్లీ ఎన్నికల కోసం ఈవిఎం యంత్రాల కమీషనింగ్ ప్రక్రియను అధికారులు అప్రమత్తంగా పూర్తి చేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఈవిఎం యంత్రాల కమీషనింగ్ ప్రక్రియను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ పరిశీలించారు. కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో అదనపు బ్యాలెట్ యూనిట్ల ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసి, ఈవిఎం యంత్రాల కమీషనింగ్ ప్రక్రియ ప్రారంభించామని అన్నారు. పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 290 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, వీటికి 25 శాతం అదనంగా బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు, 40 శాతం అదనంగా వివి ప్యాట్లు కమీషనింగ్ చేస్తున్నామని అన్నారు. పెద్దపల్లి అసెంబ్లీ పరిధిలో 735 బ్యాలెట్ యూనిట్లు, 362 కంట్రోల్ యూనిట్లు, 406 వివిప్యాట్ లు కమీషనింగ్ చేయాలని అన్నారు.



ఈవిఎం యంత్రాలు కమీషనింగ్ చేసే సమయంలో ఈవిఎం, వివిప్యాట్ నెంబర్లను ఒకటికి పదిసార్లు పరిశీలించాలని, యంత్రాలను కమీషనింగ్ చేసి సీల్ చేసే సమయంలో అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారుఈ కార్యక్రమంలో పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి సి.హెచ్. మధుమోహన్, తహసిల్దార్ రాజ్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వ్‌లో ఉన్న కంట్రోల్ యూనిట్ల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ పూర్తి

**- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్**

**- ఆన్ లైన్ ద్వారా కంట్రోల్ యూనిట్ల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ -24 అక్షరం న్యూస్:** అసెంబ్లీ ఎన్నికల నిర్వహణలో భాగంగా రిజర్వ్ లో ఉన్న కంట్రోల్ యూనిట్ల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియ కట్టు దిట్టంగా పూర్తి చేశామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు.శు క్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్‌తో కలిసి రిజర్వ్ కంట్రోల్ యూనిట్ల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టారు. లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా రిజర్వ్ కంట్రోల్ యూనిట్ల ర్యాండమైజేషన్ ప్రక్రియ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆన్ లైన్ విధానం ద్వారా చేపట్టినట్లు తెలిపారు.రామగుండం అసెంబ్లీ నియోజకవర్గానికి 67 కంట్రోల్ యూనిట్లు, మంథని అసెంబ్లీ నియోజకవర్గానికి 83, పెద్దపల్లి అసెంబ్లీ నియోజక వర్గానికి 83 కంట్రోల్ యూనిట్లు ర్యాండమైజేషన్ ప్రక్రియతో కేటాయించా మని అన్నారు. ర్యాండమైజేషన్ ప్రక్రియ ద్వారా ఏ ఈవిఎం యంత్రం ఏ పోలింగ్ కేంద్రం పరిధిలో వెళ్తుందో ఆన్ లైన్ ఎన్నికల కమిషన్ రూపొందించిన సాఫ్ట్ వేర్ మాత్రమే నిర్దేశిస్తుందని, ఎట్టి పరిస్థితుల్లో ఈవిఎం యంత్రాన్ని ఇతరులు కంట్రోల్ చేయడం కుదరదని అన్నారులి.కంట్రోల్ యూనిట్ సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ సంబంధించి హర్డ్ కాపీలు, సాఫ్ట్ కాపీలు రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందించారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రకాష్, డి.టి. షఫీ, రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# దళిత ద్రోహితో కలిసి పనిచేయడం అసాధ్యం

**- స్వచ్ఛందంగా కాంగ్రెస్ లో చేరుతున్న బారాస నాయకులు.**

**- కాంగ్రెస్ పార్టీ అంటేనే గ్యారెంటీ అని నమ్ముతున్న ప్రజలు.**

**- పరకాల కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి ప్రకాశ్ రెడ్డి.**



**హనుమకొండ/ఆత్మకూరు, నవంబర్ 24, అక్షరం న్యూస్:** దళితులను, బహుజనులను, రాజ్యాంగా రిజర్వేషన్ ద్వారా ఉద్యోగాలు పొందిన బహుజన ఉద్యోగస్తులను అవమానించి హీనంగా చూసే చల్లా ధర్మారెడ్డి తో కలిసి పని చేయలేమని టిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆత్మకూరు మండలం నాగయ్య పల్లి గ్రామానికి చెందిన గ్రామ పార్టీ అధ్యక్షులు నేరెళ్ల రమణారెడ్డి, మాజీ సర్పంచ్ పురం కుమారస్వామి ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీకి చెందిన మాదాసి ప్రభాకర్,గుండాల శ్రీనివాస్,గుండాల యాదగిరి, నేరెళ్ల సుధాకర్ రెడ్డి,రాధారపు అనిల్, బిజెపి నుండి మాదాసి సిద్ధూ తో పాటు పది కుటుంబాలు టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి రేవూరి ప్రకాష్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికీ పార్టీ కండువా కప్పి స్వాగతించారు. పది రోజుల్లో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే వచ్చిన వెంటనే మీ అందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంతోపాటు మీకు అండగా ఉండి అన్ని విధాలుగా ఆదుకుంటానని భరోసానిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే గ్యారెంటీ, ఆరు గ్యారంటీలను ,సంక్షేమ పథకాలు ఇచ్చే పార్టీ కాంగ్రెస్ అని ప్రజలు నమ్ముతున్నారు అని రేవూరి అన్నారు. 12 లక్షలతో దళిత బంధు, గృహ నిర్మాణానికి ఆరు లక్షల రూపాయలు,500 కే వంట గ్యాస్, రెండు లక్షల రైతు రుణమాఫీ, పెండ్లి చేసుకునే వధువుకు లక్ష 16 వేళ్ళతో పాటు తులం బంగారం,మహిళలకు నెలకు 2500, తెలంగాణ రాష్ట్ర అంతట మహిళలకు ఆర్టిసి బస్సులో ఉచిత ప్రయాణం కల్పించి అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటామని భరోసాని ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు జింక అశోక్, గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ గిన్నారపు భాస్కర్, బీసీ సెల్ ప్రెసిడెంట్ నేరెళ్ల రాజు, సీనియర్ నాయకులు నేరెళ్ల కర్ణాకర్ రెడ్డి, మాదాసి సూరయ్య, కొన్నే విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బి.ఆర్.ఎస్. పోటా పోటీగా ప్రచారం.



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా) నవంబరు 24, అక్షరం న్యూస్:** ఎన్నికలు సమీపిస్తుండటం తో పార్టీ లు ఎన్నికల ప్రచారం వేగవంతం చేశాయి. ఇందులో భాగంగా పట్టణం లోని మసీదుల ముందు శుక్రవారం రోజు ఇరు పార్టీలు పోటా పోటీగా ప్రచారం నిర్వహించారు. నమాజు తర్వాత ముస్లింలను కలిసి ఓట్లు అభ్యర్థించారు.ఇరు పార్టీలు తమ మేనిఫెస్టో ను ప్రజలకు వివరిస్తూ తమ అభ్యర్థిని గెలిపించాలని ముస్లిం ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బి ఆర్.ఎస్ నుంచి పారుపల్లి గుణపతి,తిప్పరపు దయాకర్, ముత్యం రమేష్, డాక్టర్ ఐలా రమేష్,ఎల్ రావు, కాంగ్రెస్ పార్టీ నుంచి అన్నయ్య గౌడ్, మినుపాల ప్రకాశ్ రావు, శాయిరి మహేందర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప దేవాలయంలో 9వ రోజు కొనసాగుతున్న మహా అన్నదానం



**వరంగల్ జిల్లా/ నర్సంపేట డివిజన్/ నవంబర్ 23 అక్షరం న్యూస్:** నర్సంపేట పట్టణం యందు శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప దేవాలయ ప్రాంగణం లో ఆలయ సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆధ్వర్యంలో 23వ మండల పూజ కార్యక్రమంలో తొమ్మిదో రోజు కొనసాగుతూ దాతలుగా పబ్బ శివ దీప్తి, గట్టు మహేష్ బాబు పెళ్లిరోజు సందర్భంగా వరంగల్ వాస్తవ్యులు,%ూ ఱ% మిషాల్ జన్మదిన సందర్భంగా తల్లి జీను కేరళ వాస్తవ్యులు ఆలయ చైర్మన్ చేతుల మీదుగా నూతన వస్త్రాలు స్వీకరించి స్వామివారి అభిషేకంలో భాగంగా నైవేద్యం సమర్పించి మాలదర స్వాములకు ఘనంగా అన్నదానం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా, మాదారపు చంద్రశేఖరం గుప్తా, దొడ్డ రవీందర్ గుప్తా, శ్రీరాం ఈశ్వరయ్య, చింతల కమలాకర్ రెడ్డి,శింగిరికొండ వేణు గోపాల్ గుప్తా, పాలకుర్తి శ్రీనివాస్ గుప్తా,దొడ్డ వేణు గుప్త,మల్యాల రాజు గుప్తా,శ్రీరాముల కార్తీక్,కె భరత్ మిడిదొడ్డి బాబురావు, చిలువేరు వెంకటరాజ్యం సత్తెమ్మ, అపరాధపు కుమారస్వామి,కొల్లూరి లక్ష్మీనారాయణ, కాట రాఘ, ఆలయ గుమస్తాలు దేశి రాము,పూల శ్రీధర్, సాహు,వంటశాల గోపి లక్ష్మీల బృందం,భక్తులు గురుస్వాములు పాల్గొనడం జరిగింది.

## కాంగ్రెస్‌ను ప్రజలు కోరుకుంటున్నారు



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 24/ అక్షరం న్యూస్ :** ప్రజలు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీని కోరుకుంటున్నారని రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కస్తూరి నరేందర్ అన్నారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మక్తాలో ఆయన ప్రచారాన్ని నిర్వహించారు. మాక్తాలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ప్రచారం మొదలు పెట్టారు. ఈ సందర్భంగా కస్తూరి నరేందర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎక్కడకు వెళ్లినా కాంగ్రెస్ కు మద్దతు తెలుపుతున్నారని తెలిపారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండలం, రెహమత్ నగర్, మరియు వివిధ కాలనీలో ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేసీఆర్ సర్కార్‌లోనే కార్మికులకు న్యాయం

-బీఆర్ఎస్ పార్టీకి మద్దతుగా నిలువడం అభినందనీయం
-బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) నవంబర్ 24 అక్షర న్యూస్:** ముఖ్యమంత్రి కేసీఆర్ సర్కార్‌లోని సింగరేణి కార్మికులకు న్యాయం జరిగిందని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ అన్నారు. రామగిరి మండలం సెంటనరీకాలనీ నుంచి మంథని వరకు సింగరేణి యువ కార్మికులు చేపట్టిన పాదయాత్రకు ఓసిపి టు వద్ద స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి వెలుగులు అందించే సింగరేణి సంస్థలో పనిచేసే కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేసి ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎంకేసీఆర్‌దేనని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనను కోరుతూ బీఆర్ఎస్ పార్టీకి మద్దతుగా నిలిచి మంథని నియోజకవర్గ అభ్యర్థిగా తన గెలుపు కోసం పాదయాత్ర నిర్వహించడం అభినందనీయమని అన్నారు. సింగరేణి యువ కార్మికులను ఆదర్శంగా తీసుకుని యువకులు గొప్పగా ఆలోచన చేసి మంచి నాయకత్వాన్ని బలపర్చాలని ఆయన ఈసందర్భంగా యువతకు పిలుపునిచ్చారు.

## కాంగ్రెస్ పార్టీ గడపగడపకు ప్రచారం



**వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:** మండలంలోని కిషన్ రావు పేట గ్రామంలో మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుదరి రమేష్ గారి ఆధ్వర్యంలో గడపగడప ప్రచారం చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను వివరిస్తూ ధర్మపురి నియోజకవర్గ అభ్యర్థి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు ఓటు వేసి గెలిపించవలసిందిగా కోరడం జరిగింది .ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు దుంపట సత్యం సీనియర్ నాయకులు సప్ప తిరుపతి నైనాల సత్తయ్య దుర్గయ్య రాకేష్ ర్యాంకి కళ్ళ చంద్రయ్య సంతోష్ పోచయ్య కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి డిగ్రీ పిజి కళాశాల విద్యార్థినిలకు రాష్ట్రస్థాయి పురస్కారం



**పెద్దపల్లి టౌన్ నవంబర్ 24 అక్షరం న్యూస్:** పెద్దపల్లి శ్రీ సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో అక్టోబర్ 15వ రోజున ప్రతి విద్యార్థి తమవంతు బాధ్యతతో ఒక చెట్టు నాటి భూతలమును కాపాడవలెను అనే అంశంపై నిర్వహించిన రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీలలో గాయత్రి డిగ్రీ పీజీ కళాశాల విద్యార్థినిలు బయోటెక్ తృతీయ సంవత్సరం విద్యార్థిని కూన పల్లవి రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానం జిల్లా స్థాయిలో మొదటి స్థానం మరియు బీకాం తృతీయ సంవత్సరం విద్యార్థిని తరణ్ణుం ఖాతున్ జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం ను కైవసం చేసుకోవడం జరిగింది వీరికి సత్య సాయి సేవా సమితి జిల్లా అధ్యక్షులు బి.వెంకటస్వామి మరియు జిల్లా బాలవికాస్ కోఆర్డినేటర్ భీమవరపు జ్యోతి మరియు జిల్లా సేవాదళ్ కోఆర్డినేటర్ వై.హన్మంతరావు బహుమతి ప్రధానోత్సవం చేయడం జరిగింది వీరిని కళాశాల అధినేత అల్లెంకి శ్రీనివాస్ ప్రిన్సిపల్ జె.రవీందర్ మరియు లెక్చరర్స్ అభినందించడం జరిగింది

# బిజెపితోనే బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి సాధ్యం...

- బిజెపి హన్మకొండ జిల్లా కార్యదర్శి మాచర్ల కుమారస్వామి

**హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 24 (అక్షరం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ తోనే బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి సాధ్యమని హన్మకొండ జిల్లా బిజెపి కార్యదర్శి మాచర్ల కుమారస్వామి అన్నారు. శుక్రవారం భీమదేవరపల్లి మండల కేంద్రంలో ఆయన కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. హుస్నాబాద్ బిజెపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మ శ్రీరాం చక్రవర్తికి ఓటు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. దేశంలో నరేంద్ర మోదీ మళ్లీ ప్రధానమంత్రి కావడం ఖాయమని, రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తే తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం నిరుపేదల అభివృద్ధి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తూ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని పేర్కొన్నారు.




ఆడపిల్లల కోసం బేటి పడావో.. బేటి బచావో.., ఎరువులకు వ్యవసాయ సబ్సిడీ నిరుపేద మహిళలకు ఉజ్వల పథకం కింద సిలిండర్ లు అందజేసినట్లు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో శనిగరం ఐలయ్య, బొల్లంపల్లి శ్యామ్, తాళ్లపల్లి సతీష్, మార్పాటి వేణుగోపాల్ రెడ్డి, దాట్ల మధుకర్, వేముల కుమారస్వామి, పోలు సరేశం, సౌజన్య, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గెలుపును ఎవరు ఆపలేరు...

- **కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యం...**
- **బిఆర్ఎస్ నాయకుల మాటలను నమ్మి మోసపోవద్దు...**
- **ఇంటింటి ప్రచారంలో మాజీ సర్పంచ్ అల్లం రమ....**

మహబూబాబాద్/కేసముద్రం/నవంబర్ 24/అక్షరం న్యూస్:-జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపును ఎవరు ఆపలేరని,మానుకోట నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మురళి నాయక్ తోనే సాధ్యమవుతుందని కేసముద్రం స్టేషన్ మాజీ సర్పంచ్ అల్లం రమ అన్నారు.శుక్రవారం నాడు కేసముద్రం పట్టణ కేంద్రంలోని ఎర్రగడ్డ,ఫ్లైఓవర్ సెంటర్లలో ఇంటింటికి తిరుగుతూ చేతికి గుర్తుకి ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బిఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మి మోసపోతే గోసపడతామని ప్రజలు ఎవరు బిఆర్ఎస్ నాయకుల మాటలను నమ్మవద్దన్నారు.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతినెల 2500,గ్యాస్ సిలిండర్ ధర 500 రూ!లకే ఇస్తామని తెలిపారు.మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం,రైతు భరోసా పథకం



కింద ప్రతి ఏటా ఎకరానికి 15వేల రూపాయలు,వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12000,వరి పంటకు 500 రూపాయలు,ఇందిరమ్మ ఇండ్లు పథకం కింద ఇల్లు లేని వారికి ఇంటి స్థలంతో పాటు ఐదు లక్షలు,యువ వికాసం పథకం క్రింద విద్యార్థులకు 5 లక్షలు,విద్యా భరోసా చేయూత పథకం క్రింద నెలకు పింఛను 4000,పదిలక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా,గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు,ఈ పథకాలను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజులలో అమలు చేస్తామని చెప్పారు.గతంలో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీకి రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చి కానుకగా ఇవ్వాలన్నారు.మండలంలో ఎవరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు,దళిత బంధు,పెన్షన్లు,రేషన్ కార్డులు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకి ఓటు వేసి డాక్టర్ మురళి నాయక్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఆమె ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు,మండల నాయకులు,జిల్లా నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు,ఎన్ఎస్యుఐ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల ధ్యేయంగా బిఆర్ఎస్ పార్టీ గెలుపు

-అయిజ పట్టణంలో ఇంటింటికి కారు గుర్తు ప్రచారం

**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్24/ అక్షరం న్యూస్:** మండల పరిధిలో సంక్షేమ పథకాల దేయంగా బిఆర్ఎస్ పార్టీ గెలుపు అయిజ పట్టణం లో ఇంటింటికి కారు గుర్తు ప్రచారం. అనంతరం శుక్రవారం 9వ వార్డు నందు జోరుగా కొనసాగుతున్న కారు గుర్తు ప్రచారం ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామి రెడ్డి ఆదేశాల మేరకు ఆయిజ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ మాల నరసింహులు ఆధ్వర్యంలో ఇంటింటికి కారు గుర్తు ప్రచారం చేశారు. అయిజ మున్సిపాలిటీ కేంద్రంలో ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు వైస్ చైర్మన్ మాల నరసింహులు అధ్వర్యంలో ప్రజలతో బిఅర్ఏస్ నాయకులతో అభిమానులతో భారీ ఎత్తున ఇంటింటికి వెళ్లి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అనేక అభివృద్ధి సంక్షేమాలు పథకాలను ఇంటింటికి వెళ్లి పథకాలను ప్రజలకు వివరిస్తూ మన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మళ్ళీ కెసిఆర్ ప్రభుత్వమే మళ్ళీ రావాలని మళ్లీ అభివృద్ధిని సాధించుకుందామని అన్నారు. ఎమ్మెల్సీ



శ్రీ చల్లా వెంకట్రామిరెడ్డి బలపరిచిన అలంపూర్ నియోజకవర్గ బిఅర్ఏస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడు ని ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించుకొని అలంపూర్ నియోజకవర్గాన్ని మొత్తాన్ని మరింత అభివృద్ధి సాధించుకుందాని ప్రజలకు తెలియజేసిన ఆయిజ బిఅర్ఏస్ నాయకులు మాజీ కౌన్సిలర్ బోయ లక్ష్మన్న,పూడూరు నరసింహులు గిర్ని చంద్ర, మాజీ వార్డు మెంబర్ నగేష్,సోషల్ మీడియా మాల వీరేష్,బిఅర్ఏస్ యువ నాయకులు, రామాంజనే యులు,నేశా భిమేష్,నేస వెంకటేష్ , నేసా భిమేశ్,మరియు 9వ వార్డు సభ్యులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమంలో సింగరేణి కార్మికులదే కీలక పాత్ర

**-బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే కార్మికుల సంక్షేమానికి పెద్దపీట**
**-పుట్ట మధు గెలుపు కోసం ముందుకు రావడం అభినందనీయం**
**-పాదయాత్రను ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ**



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) నవంబర్ 24 అక్షరం న్యూస్:** ఆనాడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన తొలి మలి దశ ఉద్యమాల్లో సింగరేణి కార్మికులు కీలకపాత్ర పోషించారని, వారి ఉద్యమస్ఫూర్తి మరువలేనిదని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ అన్నారు. సింగరేణి సంస్థలో కారుణ్య నియామకాలతో ఉద్యోగాలు పొందిన యువకులు హర్షం వ్యక్తం చేస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టమధూకర్ గెలుపు కోసం సెంటనరీ కాలనీలోని కోదండరామాలయం నుంచి మంథనిలోని గౌతమేశ్వరస్వామి ఆలయం వరకు చేపట్టిన పాదయాత్రను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలోనే మంథనినియోజకవర్గానికి ఒక ప్రత్యేకత ఉందని, ఇక్కడ సిరులు పండించే సింగరేణి సంస్థ ఉందని అన్నారు. సింగరేణి బిడ్డలు సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ నాయకత్వంలో కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేయడం జరిగిందన్నారు. అనేక ఏండ్లుగా ఎదురుచూస్తున్న కారుణ్య నియామకాలు బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే సాధ్యమయ్యాయని అన్నారు. తమ భవిష్యత్‌కు బంగారు బాటలు వేసిన బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వానికి అండగా నిలిచి ఇక్కడి అభ్యర్థి పుట్ట మధూకర్‌ను ఎమ్మెల్యేగా గెలిపించుకుని ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కానుకగా ఇవ్వాలనే మంచి ఆలోచనతో యువకులు ముందుకు రావడం అభినందనీయమన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టమధూకర్ ఎమ్మెల్యేగా అసెంబ్లీలో సింగరేణి కార్మికుల గురించి మాట్లాడే అవకాశం ఉంటుందని, ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి సమస్యలు తీసుకెళ్లవచ్చని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. మంథని ఎమ్మెల్యేగా పుట్ట మధూకర్ గెలుపు కోసం పని చేస్తామంటూ పాదయాత్ర చేపట్టి ఈ ప్రాంత ప్రజల్లో చైతన్యం తీసుకురావడం అభినందనీయమని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి,ఉపాధ్యక్షులు గౌతమ్ శంకరయ్య, వైస్ ఎంపీపీ కాపరుబోయిన శ్రీదేవి, సర్పంచ్ పల్లె ప్రతిమ, అల్లం పద్మ, ఏఎల్పి ఫిట్ సెక్రటరీ దాసరి మల్లేష్, నాయకులు బత్తుల రమేష్, బుద్దే ఉదయ్ తదితరులు పాల్గొన్నారు..

# ఉపాధ్యాయులు ఆలోచించి ఓటు వినియోగించుకోవాలి

**-ఏఐసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్షావలి ఆచారి**
**-శుక్రవారం నుంచే పోస్టల్ బ్యాలెట్**



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్24/అక్షరం న్యూస్:** మండల పరిధిలో శుక్రవారం నుంచే పోస్టల్ బ్యాలెట్ నేటి నుంచి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేస్తున్న ఉద్యోగుల, ఉపాధ్యాయులకు ఆలోచించి ఓటు వినియోగించు కోవాలని ఏఐసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్షావలి ఆచారి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాద్యాయులు సమాజానికి భావి భారత పౌరులను తయారు చేస్తారని, సమాజ శ్రేయస్సు కోరేవారు కాబట్టి ఆలోచించి కాంగ్రెస్ కు ఓటు వేయాలని కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి,పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం లో జీతాలు ఎప్పుడు పడతాయో తెలియని పరిస్థితి ఉందని,మా ప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రతి నెల 5వ తేదీ లోగా జీతాలు వచ్చేటట్లు చేస్తామని తెలిపారు. పెండింగులో ఉన్న ఉద్యోగుల డి.ఏ, పీఆర్సీ ఇచ్చేస్తామని తెలిపారు. అలాగే రోబోయే రోజులలో మెగా డీఎస్సీ వేస్తామని, ప్రస్తుత టీచర్స్ కు ఇబ్బంది లేకుండా విద్యా వాలంటరి వ్యవస్థను తెస్తామని తెలిపారు. అలాగే పతి ఉద్యోగికి హెల్త్ కార్డ్ ఆంధ్రప్రదేశ్ లోని కర్నూలు,కర్ణాటకలోని రాయచూరు లలో కూడా అన్ని కార్పొరేట్ ఆసుపత్రిలలో కూడా చెల్లుబాటు అయ్యేలా చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రెసిడెంట్ జయ్యన్న, కౌన్సెలర్ రాణెమ్మ, గిత్తల దేవరాజు,గౌతమ్ రెడ్డి, సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బిఆర్ఎస్ అగ్రవర్ణలా పార్టీలు: డా. కాళీ ప్రసాద్



**వరంగల్ జిల్లా /గీసుకొండ మండలం /అక్షరం న్యూస్ :**ఎన్నిక ప్రచారం లో భాగంగా గీసుగొండ మండలం,చంద్రయ్యపల్లి,మనుగొండ,రాంపూర్,గీసు గొండ గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో భాగంగా కోలాటాలు, డబ్బుచప్పుల నడుమ ఘన స్వాగతం పలికరు. ఈ సందర్భంగా కాళీ ప్రసాద్ మాట్లాడుతూ.. ప్రజలకు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ బిజెపి డబల్ ఇంజన్ సర్కార్ తోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందనిఅన్నాడు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలను ప్రజలు అసహ్యించుకుంటున్నాడు. పరకాల అడ్డా బిజెపి బీసీల అడ్డా నవంబర్ 30వ తేదీన ప్రజలందరూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాల్సిందిగా విజ్ఞప్తి చేసాడు. కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీలో పార్టీ అని బిజెపి పార్టీ పేదల పార్టీ అని అన్నాడు. దొంగల రాజ్యం పోవాలంటే పేదల రాజ్యం రావాలంటే కమలం పువ్వును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరాడు ఈ కార్యక్రమంలోరాష్ట్ర నాయకులు, మండల అధ్యక్షులు,బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇంచార్జ్ లు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకు ఈవిఎంలతో బిఆర్ఎస్ యువనేత వొడితెల ఇంద్రనీల్



**కరీంనగర్/ సైదాపూర్, నవంబర్24(అక్షరం న్యూస్):** శుక్రవారం మండలంలోని ఎక్లాస్పూరు, పెరకపల్లి,గొల్లగూడెం,సర్వాయి పేట,శివరాం పల్లి తదితర గ్రామాల్లో బి ఆర్ ఎస్ యువనేత వొడితెల ఇంద్రనీల్,బి ఆర్ ఎస్ ప్రజాప్రతినిధులు,నాయకులతో కలిసి ఈవిఎంలతో గడప గడపకు ప్రచారం నిర్వహిస్తూ కారు గుర్తు కు ఓటేయాలని అభ్యర్థించారు.ఇక్కడ బిఆర్ ఎస్ ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు,మహిళలు పాల్గొన్నారు.

## అభివృద్ధి పథంలో కేసిఆర్ ప్రభుత్వం మరోసారి అధికారంలోకి బీఆర్ఎస్

**-7,9వ వార్డ్ ల ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్పీ జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున**



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్24/అక్షరం న్యూస్:** మండల పరిధిలో అభివృద్ధి పథంలో కేసిఆర్ ప్రభుత్వం మరోసారి అధికారంలోకి బీఆర్ఎస్ 7,9వ వార్డ్ ల ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్పీ జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున. అనంతరం శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశ పెట్టిన పథకాలే బీఆర్ఎస్ పార్టీ ని గెలిపిస్తయని బీఆర్ఎస్పీ జిల్లా అధ్యక్షుడు మాల మల్లికార్జున అన్నారు. ఈ సందర్భ0గా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ అలంపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా విజయుడు ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి బలపరిచిన అభ్యర్థి విజయుడు ను మనమంతా ఒక్కటై గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో 7వ వార్డ్ ఇంఛార్జి ఆశ్వ పెద్దయ్య, పూసల సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేష్,9వ వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సి చల్లా వెంకట్రామిరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసిన హెూలియ దాసరి సంఘ సభ్యులు



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్24/అక్షరం న్యూస్:** మండల పరిధిలోఎమ్మెల్సి చల్లా వెంకట్రామిరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసిన హెూలియ దాసరి కుల సంఘ సభ్యులు. అనంతరం శుక్రవారం జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీ కేంద్రంలో అయిజ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ మాల నరసింహులు, 8వ వార్డు కౌన్సిలర్ సరళ పావని వెంకటేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన హోలియ దాసరి కుల సంఘ సభ్యులు,హెూలియ దాసరి కుల సంఘ సభ్యులు మాట్లాడుతూ మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు పూర్తి స్థాయి లో ఈ పథకాలు ప్రజలకు అందుతున్నాయి,అలాగే అభివృద్ధి కార్యక్రమాలకు సంక్షేమ పథకాలకు ఆకర్షణులై పోలియో దాసరి కుల సంఘ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ కి మద్దతు ఇస్తామని తెలిపారు.

## ప్రియాంక గాంధీ విజయభేరి సభకు తరలిన మండల నాయకులు




**హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 24(అక్షరం న్యూస్):** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజవర్గ కేంద్రంలో శుక్రవారం జరిగిన కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ విజయభేరి భారీ బహిరంగ సభ కు భీమదేవరపల్లి మండలం నుంచి పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. భీమదేవరపల్లి మండలం నుండి కొలుగూరి రాజు, ఊస కోయిల ప్రకాష్, ఆదరి రవీందర్, చంద్రశేఖర్ గుప్తా ఆధ్వర్యంలో ప్రత్యేక వాహనాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో సభకు తరలి వెల్లారు. మండల కేంద్రం నుంచి హుస్నాబాద్ నియోజవర్గ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గజ్జెల సురేష్ ఆధ్వర్యంలో యూత్ నాయకులు, యూత్ కార్యవర్గం, కార్యకర్తలు హుస్నాబాద్ పట్టణానికి తరలివెళ్లారు. కార్యక్రమంలో నాయకులు చిట్టెంపల్లి ఐలయ్య, మాడుగుల గోపి, శ్రీ రామోజీ సమ్మయ్య, గుడికందుల రాజు, చిట్కూరి అనిల్, శ్రీకాంత్, తాళ్లపల్లి పవన్, రాహుల్, అజయ్,కమలాకర్, తిరుపతి,కార్యకర్తలు అధిక సంఖ్యలో హుస్నాబాద్ కు తరలివెళ్లారు.

## గ్రామాలలో జోరు కారు ప్రచారం

**-ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి**



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్24/అక్షరం న్యూస్:** మండల పరిధిలో గ్రామాలలో జోరు కారు ప్రచారం సంక్షేమ పథకాలే బిఆర్ఎస్ గెలుపు ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి. అనంతరం ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం నా వివిధ గ్రామాల లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి విజయుడు భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రామ గ్రామాన ప్రచార యాత్రతో పార్టీ చేసిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని భారీ మెజార్టీతో విజేడును గెలిపించాలని ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి ప్రజలకు తెలిపారు. అలంపూర్ నియోజకవర్గంలోని అయిజ మండల పరిధిలోని ఉప్పల్ గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి మన ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలను గడపగడపకు వివరిస్తూ ప్రచారంలో ముందుకు దూసుకెళ్తున్నారు. మన అలంపూర్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడు ఓటు వేసి వేయించాలన్నారు. సారు కారు సర్కారు అనే నినాదంతో కార్యకర్తలు ప్రచారంలో ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ అధ్యక్షులు ప్రస్తుత డైరెక్టర్ సంగాపురం రాముడు,జెడ్పిటిసి వివిధ చైర్మన్లు,సర్పంచులు,ఎంపిటిసిలు,వార్డు కౌన్సిలర్లు,ప్రజా ప్రతి నిధులు,టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలి

**- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అర్జున్**



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 24/ అక్షరం న్యూస్ :** బడుగు బలగిన వర్గాల ఆశ జ్యోతి, నాయకుడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కస్తూరి నరేందర్ ను ప్రజలు గెలిపించాలని మణికొండ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అర్జున్ అన్నారు. రాజేంద్రనగర్ గడ్డపై కాంగ్రెస్ జెండాను భారీ మెజారిటీతో గెలిపించుకుందామని మణికొండ మున్సిపాలిటీ సీనియర్ నాయకులు అర్జున్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాబోతుందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీకి పథకాలను అమలు చేస్తామన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరేయాలని ప్రజలను అందరూ హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరారు.

# కడియం శ్రీహరికి ముదిరాజ్ సంఘం సంపూర్ణ మద్ధతు

**- జఫర్‌గడ్ మండలం ముదిరాజ్ సంఘం సభ్యులు..**



**జఫర్‌గడ్, నవంబర్24, అక్షరంన్యూస్ :** జనగామ జిల్లా జఫర్గఢ్ మండలం ముదిరాజ్ సంఘం సభ్యులు శుక్రవారం స్టేషన్ ఘనపూర్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరికి ముదిరాజ్ సంఘం తరుపున సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం వచ్చాక సీఎం కేసీఆర్ కుల వృత్తులను ప్రోత్సహిస్తూ అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశ పెట్టి కుల వృతులకు ఆసరాగా ఉంటున్నారని అన్నారు. అదేవిధంగా అనేక రకాల సంక్షేమ పథకాలను చేపట్టి ముదిరాజ్ కులస్తులకు అండగా నిలిచిన బిఆర్ఎస్ పార్టీకే మా మద్దతు ప్రకటిస్తున్నట్లు వారు తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం లో ముదిరాజ్ లకు అండగా నిలిచిన నాయకుడు కడియం శ్రీహరి అని అన్నారు. పేద విద్యార్థుల ఉన్నత విద్య కై కడియం ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం అందించారు. మండలంలోని ప్రతి గ్రామంలో ముదిరాజ్ కుటుంబ సభ్యులందరితో సమావేశం ఏర్పాటు చేసి కడియం శ్రీహరి కారు గుర్తుకే ఓటు వేసే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య సొసైటీ చైర్మన్ నీల రాజు, సర్పంచ్ అన్నెపు అశోక్,జిల్లా మత్స్య సొసైటీ డైరెక్టర్ యాట రాజ్ కుమార్,అలాగే మండలంలోని ముదిరాజ్ సంఘ అధ్యక్షులు,కార్యదర్శులు, డైరెక్టర్ లు చవనబోయిన కుమార్, అన్నెబొయిన ఉప్పాస్వమి,తిప్పారబోయిన కృష్ణ, కుక్కల సారంగం,అన్నె బొయిన సంపత్,దర్గయ్య,రమేష్,కృష్ణ, పరుశురాముల, నర్సింగం, యట అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# రఘునాథపల్లిలో రూ.6.37 లక్షల విలువైన గంజాయి పట్టివేత



**జనగామ జిల్లా/రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్ ) నవంబరు 24:** ఆక్రమంగా భాగ్యనగర్ ఎక్స్ ప్రెస్ రైలులో తరలిస్తున్న రూ.6.37 లక్షల విలువైన 25.5 కిలోల గంజాయిని పోలీసులు పట్టుకున్న సంఘటన జనగామ జిల్లా రఘునాథపల్లి మండల కేంద్రంలో శుక్రవారం చోటుచేసుకుంది. జనగామ రూరల్ సిఐ ఎడవెల్లి శ్రీనివాస రెడ్డి, ఎస్ఐ చాగర్ల రఘుపతి కథనం ప్రకారం..జార?ండ్ రాష్ట్రానికి చెందిన మనోజ్ సాహు అనే వ్యక్తి విశాఖపట్నం నుండి మహారాష్ట్ర ప్రాంతంలోని కళ్యాణ్ రైల్వే స్టేషన్ లో రెండు బ్యాగులలో రూ.6.37 లక్షల విలువైన 25.5 కిలోల గంజాయిని తరలిస్తున్నాడు. ఈ క్రమంలో సిర్పూర్ కాగజ్నగర్ నుండి సికింద్రాబాద్కు వెళ్లే భాగ్యనగర్ ఎక్స్ ప్రెస్ రైలులో గంజాయి ఉన్న రెండు బ్యాగులతో కాజీపేట రైల్వే స్టేషన్లో ఎక్కిన మనోజ్ సాహును పక్కా సమాచారం- మేరకు రఘునాథపల్లి పోలీసులు పట్టుకున్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర పోలీసులు రైళ్లలో సైతం తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో భాగ్యనగర్ రైలులో పోలీసుల తనిఖీలను గమనించిన మనోజ్ సాహు సికింద్రాబాద్ వెళ్లాలి ఉన్న భయాందోళనకు గురై రెండు బ్యాగులతో రఘునాథపల్లి రైల్వే స్టేషన్లో దిగి బస్సు లేక ఏదేని ప్రైవేటు వాహనంలో సికింద్రాబాద్ వెళ్లేందు, బస్టాండుకు వెళుతుండగా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదురుగా ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఎస్సై రఘుపతి, స్పెషల్ స్క్వాడ్ సిబ్బందికి రెండు బ్యాగులతో వెళుతున్న మనోజ్ సాహూ కనిపించాడు, దీంతో అతని వద్ద ఉన్న రెండు బ్యాగులు తనిఖీ చేయగా గంజాయి తరలిస్తున్నట్లు గమనించి, బ్యాగ్ లో ఉన్న 25.5 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని, మనోజ్ సాహు పై కేసు నమోదు చేయడంతో పాటు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు, కార్యక్రమంలో ఎంపీడీవో హసీం, పోలీస్ సిబ్బంది శ్రీనివాస్, వేణు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు ఖాయం...



**- యువజన నాయకులు భూక్య రామచంద్రు నాయక్...**

**మహబూబాబాద్/కేసముద్రం/నవంబర్ 24/అక్షరం న్యూస్:** జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధిక స్థానాలను కైవసం చేసుకుని రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని కేసముద్రం మండల యువజన నాయకులు భూక్య రామచంద్రు నాయక్ తెలిపారు. శుక్రవారం నాడు గాంధీనగర్ గ్రామ పంచాయతీ పరిధిలోని వెంకట్రాం తండాలో మురళి నాయక్ ను గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మేనిఫెస్టో,ఆరు గ్యారెంటీలకు ప్రజల నుండి అనూహ్య స్పందన రావడం శుభ పరిణామన్నారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్వల ఎంపిటిసి గంట అశోక్ రెడ్డి,గాంధీనగర్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు గండి శ్రీనివాస్,బోడకుంట్ల వేణు,బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మల్సూర్ నాయక్,ఉపసర్పంచ్ దేవరబోయిన రాజు,వార్డు సభ్యులు కొంతం శ్రీనివాస్,గంగ రాజు, లకపతి,గంట రఘు,గంట నర్సింహా రెడ్డి,కొమ్మాల జెయిందర్ రెడ్డి,ఆకుల సుధాకర్,పెరుమాండ్ల ఎల్లా గౌడ్,చింతనూరి చిన్న వెంకన్న,పెద్దగానిరవి,బొగ్గుల ేష్,యుగేందర్,వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వాహనాల ర్యాలీతో హోరెత్తిన పరకాల...

**- కాళీ ప్రసాద్ కు మద్దతుగా ఉమ్మడి వరంగల్ జిల్లా డాక్టర్ల కారు ర్యాలీ...**

**- బీజేవైఎం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ...**



**హనుమకొండ /పరకాల/ నవంబర్ 24, అక్షరం న్యూస్:** పరకాల బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళి ప్రసాద్ గెలుపుకై బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి ఆధ్వర్యంలో వరంగల్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న డాక్టర్లు కార్ల ర్యాలీతో మద్దతు పలికారు. గూడప్పాడ్ నుండి పరకాల పట్టణం లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి, తదనంతరం పరకాల పట్టణంలోని తెలంగాణ గాంధీ కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి బైక్ ర్యాలీని ముగించారు. అదేవిధంగా పరకాల బీజేవైఎం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. పరకాల పట్టణం శుక్రవారం వాహనాల ర్యాలీతో ఒక్కసారిగా కాషాయం మయమైంది. ప్రతి ఒక్కరు బీజేపీకి ఓటు వేయాలని వినూత్న ప్రచారం చేసినట్లు డాక్టర్లు తెలిపారు. పరకాల నియోజకవర్గంలో డాక్టర్ కాళి ప్రసాద్ గెలుపు ఖాయం అయిందని ప్రతి ఒకరం పరకాల నియోజకవర్గం లో ఉన్న గ్రామీణ వైద్యులతో సహా ప్రతి ఒక్కరం మద్దతు తెలుపుతున్నామని దీనికి ప్రజలందరూ సహకరిస్తున్నారని గుర్తు చేశారు. ఏదేమైనా భారీ మెజార్టీ లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని డాక్టర్ కాళి ప్రసాద్ ను పరకాల నియోజకవర్గం లో భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలందరికీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డా. రవీందర్ రెడ్డి, డా.సిరంగి సంతోష్,డా.దిలీప్ భానుశాలి, డా.సంజీవ్ సింగ్ యాదవ్, డా.అప్పల సుధాకర్,డా.కే అశోక్ రెడ్డి, డా. ప్రభాకర్,డా.గట్టు శ్రీనివాసులు,డా.అజిత్ మహమ్మద్,డా. సనత్,డా. ఆనంద్ బోకురే, డా. శ్రీనివాస్ వర్మ,డా.శ్రీధర్ రాజు,డా. ఎన్. సురేందర్ రెడ్డి, డా.మధు,డా.హర్షిత్ రెడ్డి డా. మన్మోహన్ రాజు, డా.ఎన్ విద్యాసాగర్, డా.దయాల్ సింగ్,డా. ప్రవీణ్,డా. సుదీప్,డా. శ్రీనివాస్,డా. ప్రవీణ్ రెడ్డి,డా.జార్జి రెడ్డి,డా.సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ సర్కారుకు నూకలు చెల్లాయి...

**- ఎన్ని జిమ్మిక్కులు చేసిన బిఆర్ఎస్ గెలిచే పరిస్థితే లేదు...**

**- కబ్జాలు చేసే నాయకులు కావాలా...? అభివృద్ధి చేసే నాయకులు కావాలా...?**

**- పత్రికా సమావేశంలో తరాల వీరేష్ యాదవ్...**



మహబూబాబాద్/కేసముద్రం/నవంబర్24/అక్షరం న్యూస్:-కేసిఆర్ ప్రభుత్వానికి నూకలు చెల్లాయని ఎన్ని జిమ్మిక్కులు చేసినా బిఆర్ఎస్ గెలిచే పరిస్థితి లేదని,కబ్జాలు చేసే నాయకులు కావాలో లేక అభివృద్ధి చేసే నాయకులు కావాలో ప్రజలు తేల్చుకోవాలని కేసముద్రం కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు తరాల వీరేశ్ యాదవ్ అన్నారు.కేసముద్రం మండల కేంద్రంలో శుక్రవారం నాడు పత్రిక సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు.. తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ సర్కార్ ఏర్పడే పరిస్థితి లేదన్నారు.బిఆర్ఎస్ బిజెపి అంతర్గతంగా ఒప్పందం చేసుకున్నది వాస్తవం కాదా అని అన్నారు.కాంగ్రెస్ నాయకులు ఎవరికీ తలొగ్గరు వెనకడుగు వేయరన్నారు.డబ్బు,మద్యంతో ప్రలోభాలకు గురి చేస్తే ప్రజలు ఓట్లు వేస్తారనే భ్రమలో ఉన్న బీఆర్ఎస్ కు తగిన గుణపాఠం చెబుతారని తెలిపారు.ఉద్యోగాలు ఇవ్వడంలో కేసీఆర్ ప్రభుత్వం ఫెయిల్ అయిందని,పేపర్ లీకులు చేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.మానుకోట అభ్యర్థి మురళి నాయక్ కు 50 వేల పైచిలుకు మెజారిటీ వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.పక్క రాష్ట్రాలలో పెన్షన్ నెలకు రూ.2,500 ఇస్తున్నారని,మరి గొప్పలు చెప్పే కేసిఆర్ తెలంగాణలో పింఛన్ కుటుంబంలో ఇద్దరికీ ఎందుకు ఇవ్వలేకపోతున్నాడని విమర్శించారు. గతంలో 24 గంటల ఉచిత కరెంటును ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని గుర్తు చేశారు.కెసిఆర్ చెప్పేవన్నీ పచ్చి అబద్ధాలేనని ప్రజలు మూడోసారి నమ్మి మోసపోవద్దన్నారు. ఎన్నికల ప్రచారంలో మురళి నాయక్ గ్రామ గ్రామానికి తండ తండాలకు వెళుతుంటే ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని,కానీ బిఆర్ఎస్ అభ్యర్థి ప్రచారానికి వెళితే అడుగడుగున అడ్డుకుంటూ ఉరికిస్తున్నారని పేర్కొన్నారు.మానుకోట గడ్డపై ఎగిరేది కాంగ్రెస్ జెండా అని ప్రజలు మురళి నాయక్ గెలుపును ఎప్పుడో ఖరారు చేశారని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు...

# ఆ ధర్మారెడ్డిని ఓడించండి.... ధర్మమైన బిజెపిని గెలిపించండి..

**- మీ బిడ్డగా ఈ గల్లీలలో తిరిగి ఆడుకున్న వ్యక్తిని నేను.. మీ కష్టసుఖాలు తెలుసు..**

**- మీ బిడ్డగా నన్ను ఆశీర్వదించండి....అభివృద్ధి చేస్తా....**

**- బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళి ప్రసాద్**



**హనుమకొండ /పరకాల/ నవంబర్ 24, అక్షరం న్యూస్:** ఆధర్మాలు చేసే ధర్మారెడ్డిని ఓడించండి ధర్మమైన బిజెపి పార్టీని గెలిపించాలని పరకాల బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళి ప్రసాద్ రావు ప్రజలను కోరారు. శుక్రవారం పరకాల పట్టణంలోని బీసీ, రాజుపేట, అంబేద్కర్ దళిత, మల్లారెడ్డిపల్లె, పద్మశాలి భవన్ కాలనీలలో ఇంటింటికి బిజెపికి ఓటు వేయాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. చిన్నప్పటినుండి తాను తిరిగిన కాలనీలో తిరుగుతూ ఉంటే తనకు తెలిసిన వాళ్ళు ఆశీర్వదిస్తూ బిజెపి ఓటు వేస్తామని తెలిపారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలుకు తన బిడ్డ ఇంటికి వచ్చినట్లు సంతోష వ్యక్తం చేశారు. బీసీ కాలనీలో ప్రజలందరూ కాళీ ప్రసాద్ వెంట తిరుగుతూ మిగతా వారికి పరిచయం చేస్తూ మన బిడ్డను మనం గెలిపించుకోవాలని తెలుపుతూ ముందుకు సాగుతున్నారు. కాళీ ప్రసాద్ మాట్లాడుతూ పరకాల నియోజకవర్గం లో అధర్మమైన ధర్మారెడ్డిని ఓడించాలని మనందరం కలిసి ఒక బీసీ బిడ్డగా నేను మీ ముందుకు వస్తున్నాను నన్ను గెలిపించాలని కోరారు. ఆయన వెంట ప్రజలు భారీగా తరలి ఆశీర్వదిస్తూ మా ఓటు బిజెపికి అంటూ నినాదిస్తూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

## బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరిని భారీ మెజారిటీతో గెలిపించాలి

**- క్లస్టర్ ఇంచార్జి ఇల్లందుల శ్రీనివాస్..**



**జఫర్ గడ్, నవంబర్24, అక్షరంన్యూస్ :** స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి ఆదేశాను సారం వెంకటాపుర్ గ్రామంలోని ఎస్సీ కాలనీలో, బీసీ కాలనీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను,అభివృద్ధి కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకొని కారు గుర్తుపై ఓటు వేసి కడియం శ్రీహరిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రచారం చేస్తున్న క్లస్టర్ ఇంఛార్జి ఇల్లందుల శ్రీనివాస్,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..సీఎం కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్నారని అన్నారు.నీతికి, నిజాయితీకి నిలువెత్తు రూపం ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి అని అన్నారు. అదేవిధంగా కడియం శ్రీహరిని భారీ మెజారిటీతో గెలిపించి ముచ్చటగా మూడో సారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ ను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులతో పాటు,గ్రామ శాఖ అధ్యక్షుడు లడే రామారావు,మాజీ సర్పంచ్ రవి,విఠల్ తో పాటు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చల్లా గెలుపుకై లక్ష్మీపురంలో ప్రచారం చేసిన అశోక్ గౌడ్



**హనుమకొండ /పరకాల/ నవంబర్ 24, అక్షరం న్యూస్:** పరకాల నియోజకవర్గం పరకాల మండలం లక్ష్మీపురం గ్రామంలో గ్రామ మాజీ సర్పంచ్, పరకాల మండల మాజీ అధ్యక్షుడు ఆముదాలపల్లి అశోక్ గౌడ్ పరకాల బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మరెడ్డి గెలుపుకై ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్తూ అభివృద్ధి ప్రదాత చల్లా ధర్మరెడ్డికి ఓటు వేసి గెలిపించాలని గ్రామస్తులను కోరారు. పరకాలలో ధర్మారెడ్డికి ఎదురులేదని ఆయన సంక్షేమ పథకాలే మళ్లీ ఆయనను మూడోసారిగా హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గెలిపిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు పల్లెబోయిన రాజు, మంగళపల్లి రాజయ్య, మాజీ ఏఎంసి డైరెక్టర్ దానం నిరంజన్ ,పల్లెబోయిన సురేష్, మాజీ సర్పంచ్ ఆలేటి రవీందర్, వడ్ల మహేందర్, యూత్ నాయకులు పల్లబోయిన రాజేష్ ,పుట్ట చంద్రమౌళి, శ్రీకాంత్, బుర్రి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అయిజ, గట్టు మండలాల్లో రేపు కరెంట్ బంద్



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్24/అక్షరం న్యూస్:** మండల పరిధిలో అయిజ, గట్టు మండలాల్లో రేపు కరెంట్ బంద్ గద్వాల జిల్లా అయిజ మండలం టీటీ దొడ్డి, ఉత్తనూరు, సీటీపాడు, గట్టు మండలం ఇందువాసి 33/11 కేవీ సబ్ స్టేషన్లకు ఉదయం 9:00 నుండి మధ్యాహ్నం 12:00 వరకు పవర్ సప్లై నిలిపివేస్తున్నట్లు గద్వాల ఏడీఈ నీలి గోవిందు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అయిజ 132/33 కేవీ సబ్ స్టేషన్ నుండి టీటీ దొడ్డి సబ్ స్టేషన్కు విద్యుత్ సరఫరా అయ్యే లైన్ వెంట చెట్ల కొమ్మలు తొలగిస్తామని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

## బీఎస్పీ అభ్యర్థి మల్లేశం గౌడ్‌కు ఆర్థిక సహాయం అందించిన మిత్రుడు



**హనుమకొండ /పరకాల/ నవంబర్ 24, అక్షరం న్యూస్:** పరకాల నియోజకవర్గ బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆముదాలపెల్లి మల్లేశం గౌడ్ కు వారి చిన్ననాటి మిత్రుడు పరకాల మండలం నాగారం గ్రామానికి చెందిన కట్టగాని భాస్కర్ గౌడ్ బహుజన బిడ్డగా బహుజనులకు మంచి కోరే నాయకుడిగా గెలిచి రావాలని ఆశీర్వదించి వారికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరకాల నియోజకవర్గ బహుజనులందరూ బహుజన బిడ్డకు పట్టం కట్టి సర్దార్ సర్వాయి పాపన్న వారసుడు మల్లేశం గౌడ్ ను అధిక మెజార్టీతో గెలిపించుకోవాలని అసెంబ్లీలో బహుజనులకు న్యాయం జరగాలంటే మల్లేశం గౌడ్ ను అసెంబ్లీకి పంపించాలని బహుజనలందరూ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని వారు అన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నాయకత్వంలో పనిచేసి నన్ను ఎమ్మెల్యేగా గెలిపించుకుంటే బహుజనులు అందరికీ అండగా ఉంటానని పరకాల నియోజకవర్గం లో స్థానికేతరులకు స్థానం లేదని, స్థానికులకే స్థానం ఉండాలి అని ఎస్సీ ,ఎస్టీ, బీసీ మైనారిటీ అగ్రవర్ణాల పేదలందరూ ఏకమై నన్ను గెలిపించాలని మల్లేశం గౌడ్ అన్నారు.

## జోరుగా కాంగ్రెస్ ఇంటింటా ప్రచారం



**హనుమకొండ/అత్మకూర్, నవంబర్ 24,అక్షరం న్యూస్:** హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గం ఆత్మకూరు మండలంలోని హౌజుబుజుర్గు గ్రామంలో ఎంపీపీ మార్క సుమలత రజనీకర్ గౌడ్ అద్వర్యంలో స్థానిక సీనియర్ నాయకులతో కలసి శుక్రవారం జోరుగా ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆరు గ్యారంటీ పథకాలను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ప్రజలను కోరారు. గత పాలకుల మాటలు నమ్మి మోసపోవద్దని, కాంగ్రెస్ తోనే రాష్ట్రం, నియోజకవర్గం, అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ప్రచారం లో సీనియర్ నేతలు షేక్ ఇమామ్ పాషా,మండ కుమారస్వామి, దామేర రాజు , ఖలీల్ ,జన్ను కుమార్ , సదయ్య, సారయ్య ,ఎస్డి భస్కీర్ , యువ నాయకులు సయ్యద్ మౌల , సైదోలి ఖైమా , సుబాన్ , మొగిలి , షేక్ వలి,సయ్యద్ కరీం, నబీ, యువకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి వెల్ఫేర్ అసోసియేషన్ వారిచే స్కూల్ ఫీజుకు ఆర్థిక సహాయం




**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 24/ అక్షరం న్యూస్ :** అందరికి విద్య అనేది అందాలని ద్యేయం పెట్టు కుంటే ఈ సమాజం చాలా బాగుంటుందని వాసవి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వోలం యాదగిరి అన్నారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక పాఠశాలలో చదువుతున్న లోహిత్ విద్యార్థికి ఆర్థిక సహాయం రూ.10 వేలు అందజేశారు. ఈ సందర్భంగా వోలం యాదగిరి మాట్లాడుతూ విద్యార్థులకు తమ వంతుగా సాయం చేయడం జరుగుతుందని వివరించారు. ఎల్లవేళలా సేవా దృక్పథంతో అసోసియేషన్ ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వాసవి వెల్ఫేర్ అసోసియేషన్, ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# పుణ్యపురంపాఠశాలకు టీవీ వితరణ...




**ఖమ్మం/వైరా నవంబర్ 24 (అక్షరంన్యూస్):** వైరా మండలం పుణ్య పురం గ్రామంలో ప్రాథమిక పాఠశాలకు 15 వేల రూపాయలు విలువైనలయన్స్ క్లబ్ వైరా ఆధ్వర్యంలో అందించారు. పిల్లల్లో విజ్ఞానాన్ని పెంపొందించాలని అదేవిధంగా సాంకేతికంగా వస్తున్నటువంటి మార్పుల కు అనుగుణంగా విద్యార్థులకు వారికి అవసరమైన సాంకేతికపరమైన వసతులు కల్పించడంలో లయన్స్ క్లబ్ వైరా ముందుంటుందని లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు అన్నారు. పుణ్య పురం ప్రాథమిక ఉన్నత పాఠశాల యందు ప్రధానోపాధ్యాయులు పోలూరి సనత్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడరు క్లబ్ సభ్యులు కొణతాలపల్లి నగేష్ యొక్క దాతృత్వంతో పాఠశాల పిల్లలు వీక్షించేందుకు, ఉత్సాహాన్ని నింపేందుకు, చదువు పట్ల అవగాహన, ఆసక్తిని పెంచేందుకు, ప్రత్యక్షంగా చూడలేని ఎన్నో విషయాలను, కథలను, నాటికలను నాటకీకరణలను, గతంలో జీవించి ఉండి ప్రస్తుతం కనుమరుగైనటు వంటి ఎన్నో విషయాలను టీవీ ద్వారా చూసి వాటిపై పూర్తిగా అవగాహన పెంపొందించుకోవడానికి అనేక ఇతర భాషలను నేర్చుకోవడానికి దృశ్య శ్రవణ పరికరాలు ఉపయోగపడతాయని వీటిని దృష్టిలో ఉంచుకొని 15 వేల రూపాయలు విలువచేసే ఎల్.ఈ.డి టీ.వీ ని పాఠశాలకు అందజేస్తున్నామని ఆయన అన్నారు. ప్రధానోపాధ్యాయులు పోలూరి సనత్ కుమార్ మాట్లాడుతూ గతంలో కూడా పెను గొండ ఉపేంద్రరావు సహకారంతో ఈ గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థినికి ఉన్నత పాఠశాలకు వెళ్లేందుకు సైకిల్ ఇప్పించడం జరిగిందని ఆయన క్లబ్ బాధ్యులను సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అబ్బూరి రమేష్, కొణతాల పల్లి నగేష్ ,మీల్స్ అండ్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, కట్ల సురేష్, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయునిలు బి.భాగ్యమ్మ, షేక్ హసీనా, ఎస్.ధన లక్ష్మి,, సి.ఆర్.పి ఏసు కృప, ఎస్.ఎం.సి చైర్మన్ కరుణాకర్‌రావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ బీమా ప్రతి ఇంటిటి ధీమా...

- ఎమ్మెల్యే చల్లా..



**హనుమకొండ /పరకాల/ నవంబర్ 24, అక్షరం న్యూస్:** పరకాల నియోజకవర్గంలో నడికూడ మండలం నర్సక్కపల్లి, చౌటుపర్తి, ముస్త్యాలపల్లి, నడికూడ మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన పరకాల బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి రైతుల మీద ప్రేమ లేదని, గతంలో వ్యవసాయానికి విద్యుత్ సరఫరా అర్ధరాత్రి ఇచ్చేదని, కానీ కేసీఆర్ నాయత్వంలో 24 గంటల నాణ్యమైన ఉచిత కరెంటు ఇస్తున్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం. కేసీఆర్ ఒక విజన్ ఉన్న నాయకుడు, ప్రతి ఒక్కరు స్వశక్తి మీద నిలబడి ఆర్థికంగా ఎదగాలని కోరుకునే నేత కేసీఆర్ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గత పాలనలో ఎక్కడ చూసిన ఆకలి కేకలు, అరాచకలేనని,ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో తెలంగాణ అభివృద్ధి చెందిందని, వృద్ధులకు, వితంతులు, దివ్యంగులు , ఒంటరి మహిళలను సామాజిక బాధ్యతగా ఆదుకోవాలని ఉద్దేశంతో దేశంలో ఎక్కడ లేని విధంగా రూ.2 వెల పెన్షన్ ఇస్తున్నామని, రాబోయే రోజుల్లో దానిని రూ.5 వేలకు పెంచుతున్నామని అన్నారు. వందల్లో ఉన్న పెన్షన్ వేలల్లోకి తీసుకువచ్చిన ఘనత కేసీఆర్ దని అన్నారు. రైతు బీమా తరహాలో తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రజలకు తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి వ్యక్తికి కేసీఆర్ బీమా చెల్లిస్తామని, ఆ బీమా ద్వారా రూ.5 లక్షల రూపాయలు అందిస్తామని అన్నారు. ఎన్నికల అనంతరం అసైన్డ్ భూములు కలిగి ఉన్నవారికి భూ హక్కులు కలిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బి.ఆర్.ఎస్.పార్టీలో చేరిన వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటా..

- ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి..




**వరంగల్ జిల్లా /గీసుకొండ మండలం /అక్షరం న్యూస్ :** పరకాల నియోజకవర్గంలో గీసుగొండ మండలం గంగదేవిపల్లి గ్రామంలోని వివిధ పార్టీలకు చెందిన వారు పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ లో చేరడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ లోకి వచ్చిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపాడు.పార్టీ లో చేరిన వారిని అండగా ఉంటూ కంటికిరెప్పలా కాపాడుకుంటామని అన్నాడు.పార్టీ లో చేరిన వారు ముస్కు రమేష్ ( జనసేన 4 వ వార్డు మెంబర్ ), గొనె జయపాల్ (కాంగ్రెస్ నాయకులు), గాడుదుల రాజు (కాంగ్రెస్ నాయకులు), దాసరి రాజు (కాంగ్రెస్ నాయకులు) , దాసరి సతీష్ (కాంగ్రెస్ నాయకులు), దాసరి అయిలయ్య (కాంగ్రెస్ నాయకులు), గాధం పెద్ద మల్లేష్ ( సిపిఎం నాయకులు).ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ,ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# సుల్తానాబాద్‌లో తారాస్థాయికి చేరిన కాంగ్రెస్ ప్రచారం

**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), నవంబరు 24, అక్షరం న్యూస్:** సుల్తానాబాద్ లో ఎన్నికల ప్రచార రాజకీయం తారా స్థాయికి చేరింది.శుక్రవారం రోజు పట్టణం లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయ రమణారావు ఇతర పార్టీల కంటే భిన్నంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పట్టణం లోని అన్ని వార్డుల్లో కార్నర్ మీటింగ్ పేరిట పెద్ద ఎత్తున సభలు నిర్వహించి పార్టీ పథకాలను ప్రజలకు వివరించారు.ప్రధానంగా పదేళ్ల కాలంలో ప్రభుత్వ వైఫల్యాలను ఎండ గట్టారు.తద్వారా జరిగిన నష్టాన్ని ప్రజలకు వివరించారు. మున్సిపల్ పరిధి లోని పూసల నుంచి మొదలైన ర్యాలీ పట్టణ ప్రముఖ వీధుల గుండా మొత్తం పట్టణాన్ని చుట్టి గట్టేపల్లి రోడ్డు వరకు సాగింది.కాంగ్రెస్ కౌన్సిలర్లు, నాయకులు పెద్ద ఎత్తున జన సమీకరణ చేయగా ఎమ్మెల్యే అభ్యర్థి విజయ రమణారావు ప్రభుత్వ విధానాలను విమర్శిస్తూ తన దైన శైలిలో ప్రజలను ఆకట్టుకున్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మొదలు,మాజీ నాయకులు,అభిమానులు, మహిళలు పెద్ద ఎత్తున ప్రచారం పాల్గొని పార్టీ పై తమ అభిమానాన్ని చాటుకున్నారు.కర్ణాటక రాష్ట్ర పౌర సరఫరాలు మంత్రి మునియప్ప ఎన్నికల అబ్జర్వర్ గా హాజరయ్యారు.మాజీ సర్పంచి, అన్నయ్య గౌడ్, ముత్యాల రవీందర్,ముస్తఫా,సిద్ద తిరుపతి, చిలుక సతీష్,అబ్బయ్య గౌడ్,మినుపాల ప్రకాష్ రావు, వరప్రదీప్,సాయిరి మహేందర్, వరప్రసాద్, బిరుదు కృష్ణ ,మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు, కిషోర్ కుమార్, అమీర్ శెట్టి తిరుపతి,అమీర్ శెట్టి రాజలింగం, గరిగే శ్రీనివాస్,పార్టీ కార్య కర్తలు.అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.





# తెలంగాణలో 85 స్థానాలు కాంగ్రెస్ విజయభేరి మ్రోగిస్తుంది

- చెన్నూరు కాంగ్రెస్ అభ్యర్థి వివేక్

**మంచిర్యాలబ్యూరో,నవంబరు24, (అక్షరం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలోని 85 స్థానాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఈ దఫా 30 తేదీన జరిగే ఎన్నికలలో విజయం సాధిస్తున్నట్లు చెన్నూర్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ వివేక్ వెంకట స్వామి అన్నారు.ఆ క్రమంలో చూస్తే..మంచిర్యాలలోని ఆయన నివాసంలో శుక్రవారం ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా సమావేశం నిర్వహించారు.ఆ సందర్భంగా వివేక్ మాట్లాడుతూ..సింగరేణి కార్మికుల సొంతింటి కల నెరవేర్చుతామని రూ.15 లక్షల వడ్డీ లేని రుణం ఇప్పిస్తామని హామీ ఇచ్చారు.అలాగే సింగరేణిలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు.అదేవిధంగా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు.సింగరేణి నుంచి నేరుగా మెడికల్ రెఫరల్ హైదరాబాద్ కు వెళ్ళడానికి వీలుగా ప్రణాళిక రెడీ చేస్తామన్నారు.కాంగ్రెస్ పార్టీలో ఉచిత కరెంట్ అన్నారు ఇచ్చారని వడ్డీలేని రుణం కూడా ఇచ్చారని ఇప్పుడు మ్యానిఫెస్టో లో పెట్టిన ప్రతి అంశం కార్యాచరణలో ఉంటదన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 85 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ గెలవనుంది సర్వేలు చెప్తున్నాయని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అవినీతిలో కూరుకు పోయిందన్నారు.ఎన్నికల సమయాల్లో ఇంటి ఇంటికి నల్ల నీళ్లు ఇయ్యకుంటే ఓట్లు అడగనన్నారు.చెన్నూరు లో ఎక్కడ చూసినా నీళ్ల సమస్య ఉందని ఆ సమస్యలే ఆయన దృష్టికి తెచ్చారని కాంగ్రెస్ పార్టీ గెలవనుందని ఆ ప్రాంతాలను ఎలా అభివృద్ధి చేయాలో ఆలోచన చేస్తున్నామని వెల్లడించారు.ముఖ్యమంత్రి కేసీఆర్ కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉండదని అది ఇది అంటున్నాడు అన్ని అబద్ధాలేన్నారు.లాక్షా యాభై ఇందిరమ్మ ఇల్లులు కాంగ్రెస్ హయంలో వచ్చాయని రాజీవ్ ఆరోగ్య పథకం 2 లక్షలు ఉండే 10 లక్షలు పెంచినట్లు వ్యాఖ్యానించారు.రైతును కోటీశ్వరుడిని చేస్తా అని కెసిఆర్ కోటీశ్వరుడు అయ్అయ్యాడని కె సీఆర్ ను 10 సంవత్సరాలు నమ్ముకున్న కేవలం తన కుటుంబంను బంగారు కుటుంబ చేసుకున్నాడని పేర్కొన్నారు.చెన్నూరు ని అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్తామని ఆయన ప్రకటించారు.జనం కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీల వైపే ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. బాల్క సుమన్ చెన్నూరు ప్రాంతాల్లో తిరగలేదని సమస్యలు తీర్చలేదన్నారు.అధికారంలో ఉన్న లేకున్నా విశాఖ ట్రస్ట్ నుంచి ఎన్నో సేవ కార్యక్రమాలు చేశామన్నారు.చెన్నూరు ప్రజలు ఇప్పటి వరకు బాల్క సుమన్ ను చూడలేదని నాతో చాలా మందన్నారని గుర్తు చేశారు.ముఖ్యమంత్రి మాయ మాటలు చెప్పి అబద్ధాలు చెప్తుండన్నారు.సింగరేణి



ప్రైవేటీకరణ తీస్కొచినవ్యక్తుల్లో బాల్క సుమన్ కూడా ఉన్నారన్నారు.పార్లమెంట్ లో 13 మంది బిఆర్ఎస్ ఎంపీలు లు బిల్లుని ఆమోదం తెలిపారని తెలిపారు. ముఖ్యంగా తెలంగాణ లో బిఆర్ఎస్ కు కు కేవలం 20 సీట్లు మాత్రమే వస్తాయన్నారు.ఓటమి భయం తో కేసీఆర్ ఏది పడితే అది మాట్లాడు తున్నారని ఆ తుగ్లక్ ముఖ్యమంత్రి కాళేశ్వర్ కటిండన్నారు. అంతేకాకుండా పుస్తకాలు చదివి ఎవడైన ప్రాజెక్టు కడతారా అని ప్రశ్నల వర్షం కురిపించారు.వాస్తవానికి సీఎం కేసీఆర్ ను ప్రాసిక్యూట్ చేయాలి అప్పుడే నిజాలు వస్తాయన్నారు.70 -80 కోట్లు మిషిన్ భగీరథ నుంచి లూటీ చేసిండని బిజెపి,టిఆర్ఎస్ పార్టీలు ఇద్దరు ఒకటే కలసి ఉన్నారని ఆ పార్టీని వీడి కాంగ్రెస్ కి వచ్చినట్లు తెలిపారు.బీజేపీ మ్యానిఫెస్టో మెంబర్ గా ఉన్న మ్యానిఫెస్టో లో మంచి అంశాలు ఉండేవని కవిత అరెస్ట్ అంశం కూడా మ్యానిఫెస్టోలో ఉన్నట్లు వివరించారు.గడ్డం వివేక్ అనే నేను నీతి నిజాయితీగా ఉండే వ్యక్తిగా పేరుగాంచినట్లు ఆయన తెలిపారు.వివేక్ ఆస్తులపై ఎన్ని సోదాలు చేసిన ఆయన దగ్గర ఇల్లిగల్ ఎమి లేవని ఫైట్ చేయడానికి రెడీగా ఉన్నట్లు పేర్కొన్నారు.విజిలెన్స్ సంస్థ నుంచి 9 కోట్లు ప్రభుత్వం కు పన్ను కట్టామని ఆ విషయం అధికారులు చెప్పలేదన్నారు. గడ్డం వివేక్ ఎంపీ గా ఉన్నపుడు14 కోట్లతో చెన్నూర్ లో మంచి నీటి సరఫరా పథకం తెచ్చినట్లు వెల్లడించారు.మందమర్రి,రామకృష్ణాపూర్లో కూడా కాంగ్రెస్ హయాంలో ఉన్న అభివృద్ధే ఇప్పటికి అలాగే ఉందన్నారు.తాను ఎంపీ గా ఉన్నప్పుడు రెండు రైల్వే బ్రిడ్జి లని సాంక్షన్ చేయించినట్లు గుర్తు చేశారు.బాల్క సుమన్ ఎంపీ ఎమ్మెల్యేగా గా ఉన్న ప్రజలకు చేసింది ఏమి లేదన్నారు. భారతీయ జనతా పార్టీ కి చిత్తశుద్ధి ఉంటే కవిత, కేసీఆర్, సంతోష్ రావ్ పై రెయిడ్స్ చేయాలని ప్రకటించారు.

# శాయంపేట (హవేలీ) గ్రామంలో బిఆర్ఎస్ కాలి కాంగ్రెస్ లోకి చేరిక

**వరంగల్ జిల్లా/ గీసుకొండ మండలం /అక్షరం న్యూస్ :** సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డ్ మెంబర్ తో సహా 60 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరిక. ప్రజా ప్రతినిధులు పార్టీ విడడం తో బిఆర్ఎస్ గుండెల్లో భయం పుట్టింది. గీసుగొండ మండలం శాయంపేట (హవేలీ) గ్రామ బిఆర్ ఎస్ పార్టీ సర్పంచ్ రాజబోయిన రజిత- బిక్షపతి యాదవ్,ఉపసర్పంచ్ గాలి అరుణ-భాస్కర్,వార్డ్ నెంబర్ బోళ్ల ప్రభాకర్,తండా దిలీప్,అల్లం ఆనంద రెడ్డి సముద్రాల రాజేందర్ లతో పాటు 60మంది కుటుంబ సభ్యులు బిఆర్ పార్టీ కీ రాజీనామా చేసి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల రుద్ర ప్రసాద్,గ్రామ పార్టీ అధ్యక్షులు జుల రమేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు దాజి శివ ఆధ్వర్యంలో పరకాల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు..ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించిన రేవూరి.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొమ్మగాని రాజు, అల్లం అశోక్,మాసాని ప్రకాష్,



కొంగర హరీష్,ఎండి మనారుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన దళిత బంధు కోఆర్డినేటర్



**హనుమకొండ/ఆత్మకూరు,నవంబర్ 24, అక్షరం న్యూస్:** హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గం ఆత్మకూరు మండలంలోని బీఆర్ఎస్ నేతలు కారు దిగి హస్తం అందుకుంటున్నారు. మండలానికి చెందిన దళిత బంధు కో ఆర్డినేటర్ జన్ను సుధాకర్, పెంచికలపేట సొసైటీ మాజీ డైరెక్టర్ మూల కృష్ణ మూర్తి, బీఆర్ఎస్ కు రాజీనామా చేసి పరకాల కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. వారికి రేవూరి కండువా కప్పి స్వాగతించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరకాల లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని, తన గెలుపుకు ఎవరు ఆపలేరని ధీమా వ్యక్తంచేశారు. కామారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్కర్స్ కుమారస్వామి, ఎలగొండ రాజు,ముల కన్నయ్య,లింగమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీకి రాజీనామా చేసిన మొలుగూరి హరికృష్ణ



**కరీంనగర్/సైదాపూర్,నవంబర్24(అక్షరం న్యూస్):** ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీకి రాజీనామా చేసినట్లు మొలుగూరి హరికృష్ణ తెలిపారు.గత ఏడు సంవత్సరాలనుండి ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ విద్యార్థి విభాగం ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ జిల్లా కార్యవర్గ సభ్యునిగా,జిల్లా కార్యదర్శిగా,ప్రస్తుతం రాష్ట్ర కార్యదర్శిగా పదవిలో ఉన్నానని,వ్యక్తిగత కారణాల దృష్ట్యా పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి పదవికి రాజీనామా చేస్తున్నానని,రాజీనామా పత్రాన్ని ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండ సురేందర్ రెడ్డి కి పంపించినట్లు,పార్టీకి రాజీనామా చేయడం బాధాకరమైన విషయమని, ఇప్పటివరకు సహకరించిన పార్టీ రాష్ట్ర నాయకత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ త్వరలోనే భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని హరికృష్ణ తెలిపారు.

## రాజేంద్రనగర్‌లో జోరుగా బీజేపీ ప్రచారం



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 24/ అక్షరం న్యూస్ :** ఈ ఎన్నికల్లో బీజేపీ పార్టీ గెలుపు ఖాయమని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కాలనీలలో తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్‌రెడ్డి మాటాడుతూ అపార్ట్మెంట్ వాసులు తోకల శ్రీనివాస్‌రెడ్డికి మద్దతు తెలిపారు. విద్యావంతుడు, యంగ్ అండ్ డైనమిక్ లీడర్ తో తమ సమస్యలు పరిష్కాంమవుతాయని స్థానికులు తెలుపుతున్నారు. ఒక్క సారి అవకాశమిస్తే మార్పు చేసి చూపిస్తానని తెలిపారు. ప్రకాష్ గౌడ్ లా అసెంబ్లీలో నిద్రపోకుండా ప్రజా సమస్యల పరిష్కారం కోసం అసెంబ్లీలో కొట్లాడతానని తెలిపారు.

## ఒక అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా తోకల శ్రీనివాస్ రెడ్డి



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 24/ అక్షరం న్యూస్ :** రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బీజేపీ గెలుపు ఖాయమని ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు. శుక్రవారం బీజేపీ పార్టీ అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డికి మద్ధతుగా ప్రచారం చేశారు. అభ్యర్థి తోకలతో కలసి కరపత్రాలు, స్టిక్కర్లు ఎమ్మార్పీఎస్ నేతలు ఏర్పాటు చేశారు. బుద్వేలు నుంచి సుమారు 100 మంది తోకల శ్రీనివాస్‌రెడ్డిసమక్షంలో బీజేపీలో చేరారు. వారందరికీ కాషాయకండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాజేంద్ర నగర్ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి గెలుపు కోసం తాము అహర్నిశలు పాటుపడుతామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు బీజేపీ పార్టీని స్వచ్ఛందంగా కోరుకుంటున్నారని తెలిపారు. పువ్వు గుర్తుకు తమ ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.